
నవతెలంగాణ
1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
సోమవారం 06 మార్చి 2023







అదుపుతప్పి ఆటో బోల్తా...ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-గణపురం

మండలం లోని గాంధీనగర్. గ్రామం లో ఆదివారం అదుపుతప్పి ఆటో బోల్తా పడడంతో ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రేగొండ మండలం రంగయ్య పల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బలుగూరి ప్రభాకర్. గాంధీనగర్ నుండి గణపురం వస్తుండగా గాంధీనగర్ గ్రామపంచాయతీ సమీపంలో కుక్క ఎదురు రావడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న మండల కేంద్రానికి చెందిన రేష్మ. రేగొండ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మరో మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని ప్రైవేటు వాహనం ద్వారా పరకాల ఆసుపత్రికి తరలించారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - ములుగు

మృతుడి కుటుంబానికి సాయం అందించిన ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు,వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన అన్నెబోయిన పవన్ ఇటీవలే మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా ఆదివారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు. యువకుడు పవన్ మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి సహృదయాన్ని చాటుకున్నారు,తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు , ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



ఉద్యమ నాయకుడు నల్లెల్లకు ఘన నివాళి

- కుమారన్న సేవలు మరువలేనివి : ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ, ములుగు జిల్లా సాధన ఉద్యమకారుడు నల్లెల్ల కుమారస్వామికి జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం దశదినకర్మకు హాజరై ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో నల్లెల కుమారస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో సీతక్క మాట్లాడుతూ కుమారన్న మరణం కాంగ్రెస్ పార్టీకి, ములుగు ప్రాంత ప్రజలకు తీరని లోటని అన్నారు. విద్యార్థి నాయకుడిగా ఆయన ప్రస్థానం మొదలై ములుగు సర్పంచిగా రెండు పర్యాయాలు ఎంపీపీ గా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా ప్రజలకు పార్టీకి సేవ చేసిన మహనీయుడు అని కొనియాడారు. అనంతరం ఆయా మండాలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు అందరూ కలిసి రూ.12 లక్షలు కుమరాన్న కుటుంబానికి ఆర్థికసాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా మండల గ్రామ నాయకులు అనుబంధ సంఘాల జిల్లా,మండల, గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అక్రమంగా గంజాయి తరలింపు

- కిలో గంజాయి స్వాధీనం, యువకుల అరెస్ట్

నవతెలంగాణ-కాజీపేట

అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని వారి వద్ద కిలో గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటన కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆదివారం కాజీపేట పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ శనివారం సాయంత్రం విధులలో భాగంగా కాజీపేట ఎస్సై ప్రమోద్ కుమార్ సిబ్బందితో కలిసి కాజీపేట మెయిన్ రోడ్డు రాజ్ కమల్ బార్ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వారిపై అనుమానంతో ముగ్గురు వ్యక్తులను వెంబడించి అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. వారి వద్ద కిలో ఎండు గంజాయి లభ్యమయింది. ముగ్గురు యువకులను విచారించగా గణిపాక సాయి కృష్ణ 19, బల్లి మధు 23, కొట్టే రాజశేఖర్ 21 లుగా కాజీపేట ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. గంజాయికి బానిసలుగా మారి తాగడానికి గంజాయిని తరలిస్తూ పోలీసులకు పట్టుబడినట్లు తెలిపారు. ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

ఈ నెల 8న తొర్రూరుకు కేటీఆర్ రాక

- పలు అభివద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- 20 వేల మంది మహిళలతో భారీ బహిరంగ సభ
- మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు



నవతెలంగాణ-తొర్రూరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8న పాలకుర్తి నియోజకవర్గానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి కేటీఆర్ రానున్నారు. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం తొర్రూరు పట్టణ అభివద్ధి మీద సంబంధిత అధికారుల తో సమీక్ష చేస్తారు. ఆ తర్వాత కనీవినీ ఎరగని రీతిలో 20 వేల మంది మహిళలతో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడతారు. అదే రోజు కేటీఆర్ నోట ద్వారా మహిళలకు చెక్కులు పంపిణీ చేస్తారు. ఈ సభ ఏర్పాట్లపై పాలకుర్తి ఎమ్మెల్యే, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధుల తో తొర్రూరు లో ఆదివారం సమీక్షించారు. అనంతరం పార్టీ నేతలు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. అలాగే అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి, హెలిప్యాడ్, బహిరంగ సభా స్థలం, పార్కింగ్ స్థలాలను మంత్రి ఎర్రబెల్లి పరిశీలించారు. ఏర్పాట్ల పై అధికారులతో చర్చించారు. కేటీఆర్ సభ విజయవంతానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మరోవైపు పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో మంత్రి ఎర్రబెల్లి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ సభ, జన సమీకరణ పై చర్చించారు. కేటీఆర్ రాక సందర్భంగా తొర్రూరు పట్టణ అభివృద్ధికి కావాల్సిన మరిన్ని నిధులు, అవసరాల గురించి మాట్లాడారు. ఆ రోజు కేటీఆర్ ను అభ్యర్థించాల్సిన అంశాలపై చర్చించారు. ఇక ఇదే సమయంలో అటు అధికారులు, ఇటు పార్టీ శ్రేణులకు అంశాల వారీగా బాధ్యతలు అప్పగించారు. వారి వారి బాధ్యతలు సరిగా నిర్వర్తించడంతో పాటు, పూర్తిగా తొర్రూరు లోనే ఉండి, ఆరోజు కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్ చంద్ర పవార్, డి ఆర్ డి ఓ, ఆర్డీవో, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నియోజక వర్గానికి పెద్ద నీరటిని వాడను

- అట్టహాసంగా సాగిన బుగులోని బ్రహ్మోత్సవాలు
- తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ- స్టేషన్‌ఘనపూర్

రైతుల ఎదురుచూపులకు, సాగునీటిని విడుదల చేసే బాధ్యత తనదని, నియోజక వర్గంలో ఎకరం పంట ఎండకుండా చూస్తానని, నియోజకవర్గ రిజర్వాయర్లకు పెద్ద నీరటి వాడినని రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీ బుగులు వెంకటేశ్వర దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మహాపూర్ణాహుతి వేడుకకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండో తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీ బుగులు వెంకన్న ఆలయ చైర్మన్ గా పొట్లపల్లి శ్రీధర్ రావు, ఖర్చులకు లెక్క చేయకుండా ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయమని అన్నారు. సీజీఎఫ్ రూ. 50లక్షలతో కాలక్షేప మండపం, గత కాంట్రాక్టర్ అలసత్వంతో పెండింగ్ పడగా, శ్రీధర్ బాబు నూతన భాధ్యతలు చేపట్టడమే తడవుగా మండపం నిర్మాణంతో పాటుగా, ప్రారంభించుకున్నామన్నారు. రెండోసారి సిజిఎఫ్ రూ. 50లక్షలు, చైర్మన్ స్వంత నిధులతో కలిపి అతిథి గృహం, గుట్టపైకి మెట్లు, సులభ కాంప్లెక్స్, పార్కింగ్ నిర్మాణ పనులు జరిపినట్లు పేర్కొన్నారు. చైర్మన్ తండ్రి చక్రధర్ రావు జ్ఞాపకార్థం రూ. 10లక్షలతో దేవస్థానం ఉత్తర భాగంలో ప్రాకార నిర్మాణం, రాజగోపురం, ఇతర అభివృద్ధి పనులకు రూ.38 లక్షలు పొట్లపల్లి శ్రీధర్ రావు, కిరణ్మయి, కూతురు, అల్లుడు అన్నమనేని అనూష, హనుమాన్ ప్రసాద్, మనుమడు ఆరుష్ సాయంతో మొత్తంగా 48 లక్షలతో ఆలయ అభివద్ధి చేయగా, చైర్మన్ సేవలకు గుర్తింపుగా రెండో మారు దేవాదాయశాఖ మంత్రి మరో ఏడాది పదవిని పొడుస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, బ్రహ్మోత్సవాలు దిగ్విజయం చేసినందుకు, అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. చిల్పూర్ బుగులోని ఆశీస్సులతో నియోజకవర్గంలో ఐదోసారి ఎమ్మెల్యేగా జెండా ఎగరేయడం ఖాయమని, కార్యకర్తలు, నాయకులు,పార్టీ, ప్రజా ప్రతినిధులు నిబద్ధతతో, అకుంఠిత దీక్షతో, సైనికులవలె పని చేద్దామని పిలుపునిచ్చారు. రాబోయేది ఎన్నికల కాలమని శక్తి వంచన లేకుండా కష్టి



చేయాలన్నారు. రాబోయే దేశ ప్రధానిగా కేసీఆర్, యూత్ ఐకాన్ కేటీఆర్ కాబోయే సీఎం గా చూడాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో అభివద్ధి, సంక్షేమం ముందు వరుసలో ఉందని అన్నారు. రైతుల శ్రేయస్సు లక్ష్యంగా సాగునీటి రంగానికి నియోజకవర్గ పరిధిలోని ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి మల్లన్న గండి, అలాగే స్టేషన్ ఘన్పూర్ కు వచ్చే డెలివరీ పాయింట్స్, జఫర్గడ్ మండలానికి కలిపి, ఏకకాలంలో ఈ మూడు ప్రాంతాలకు ఈనెల 9న అధికారికంగా సాగునీటిని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కో ఆర్డినేటర్లు ఆకుల కుమార్, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్, మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జీ రంగు రమేష్, దిశా కమిటీ సభ్యులు రమేష్ నాయక్, మండల అధ్యక్షులు రమేష్ నాయక్, వారాల రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు శ్యాం సుందర్, రంగు హరీష్, రాజన్ బాబు, ఉప సర్పంచ్ రాజు, జీడి ఆనందం, ధర్మ కర్తల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొడవడంచ గ్రామంలో స్వామివారి జాతర బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని సింహ వాహనంపై డప్పు చప్పుళ్ల వాయిద్యాల మధ్య గ్రామంలోని మాడవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సందర్శకులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం స్వామివారి గరుడోత్సవం అంగరంగ వైభవంగా పూజారులు జరిపించారు. భక్తుల సౌకర్యార్థం పరకాల భూపాలపల్లి డిపోల నుండి ఆర్టిసి బస్సును ప్రారంభించినట్లు ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్, చైర్మన్ అనిత కరుణాకర్ రెడ్డి తెలిపారు. జాతరను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పబ్బ శ్రీనివాస్, ఆలయ కమిటీ డైరెక్టర్లు పోగు సుమన్, తిరుపతి, లింగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ సిబ్బంది రవీందర్, శ్రావణ్, సుధాకర్ ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సుధాకర్‌రావు మృతి తీరని లోటు

- టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు గౌడ్

నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ జిల్లా జర్నలిస్టులను సీనియర్ జర్నలిస్ట్ సుధాకర్ రావు అకాల మృతి తీవ్రంగా కలిచి వేసిందని, ఆయన మృతి తీరని లోటని టీడబ్ల్యూజేఫ్ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజుగౌడ్ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జర్నలిస్టు యూనియన్ కోశాధికారిగా పని చేసినప్పటికీ సర్వం తానే యూనియన్‌ను భుజాలపై మోసుకుని తిరిగేలా పని చేసే వాడని అన్నారు. ప్రెస్ క్లబ్ అంటేనే సుధాకర్ అనే స్థాయికి ఎదిగాడని, ఎవరికి ఏ అవసరం వచ్చినా సుధాకర్ రావు అండగా ఉండేవాడని గుర్తు చేశారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలిచి సేవలందించినట్టు చెప్పారు. ఆయన సేవలు ఎనలేనివని, ఆయన మృతి యూనియన్ కు తీరని లోటు అన్నారు. అనంతరం సుధాకర్‌రావు మృతి పట్ల సానుభూతి తెలిపారు.

వృద్ధులకు బట్టలు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



గండ్ర మోహన్ రెడ్డి (జిఎంఆర్) ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గండ్ర గౌతమ్‌రెడ్డి జన్మ దినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ యువజన నాయకులు కట్ల పూర్ణచందర్ ఆధ్వర్యంలో వృద్ధులకు, మహిళలకు పండ్లు, బట్టలు పంపిణీ చేశారు. జయశంకర్ జిల్లా కేంద్రంలో ఆదివారం గౌతమ్ రెడ్డి జన్మదినం సందర్భంగా అమృత వర్షిణి అనాథాశ్రమంలోని మహిళలకు, వృద్ధులకు, రోడ్లపై సంచరిస్తున్న అనాధ వృద్ధ మహిళలకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. జిఎంఆర్ ట్రస్ట్ గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలకు శిక్షణ ఇవ్వడం, వంద పడకల ఆసుపత్రిలో ప్రతిరోజు అన్నదానం, ఆసుపత్రిలో కోటి రూపాయల నిధులతో వెంటిలేటర్లు, యంత్రాలు సమకూర్చడం గౌతమ్ రెడ్డి ఉదాసీనతకు, గొప్ప మనసుకు, పేదలకు సేవ చేయాలనే దృఢ సంకల్పానికి నిదర్శనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూసల యుగేంద్ర చారి, దూడ సుధాకర్, జోరు రాజ్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కన్నారం వేలేరు మండలంలోనే ఉండాలి

మెజారిటీ గ్రామస్థుల డిమాండ్



నవతెలంగాణ-వేలేరు

నూతన మండలాల ఏర్పాటులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అప్పటి ధర్మసాగర్ మండలంలోని గ్రామపంచా యతీలతోపాటు భీమదేవరపల్లి మండలంలోని కన్నారం, ఎర్రబెల్లి రెండు గ్రామాల కలయికతో ఎమ్మెల్సీ రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో వేలేరు మండలం ఏర్పడింది. ఇటీవల కన్నారం గ్రామం సిద్దిపేట్ జిల్లా అక్కన్నపేట మండలంలో కలు స్తుందనే చర్చ ప్రజల్లో జోరుగా జరగుతున్న నేపథ్యంలో నవతెలంగాణ గ్రామాన్ని సందర్శించింది. మెజారిటీ గ్రామస్థులు కన్నారం గ్రామం వేలేరు మండలంలోనే ఉం డాలని డిమాండ్ చేస్తున్న పరిస్థితి ఉంది.



డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక కృషితో వేలేరు మండలంలో ఫిబ్రవరి 27 న రాష్ట్ర మంత్రి కేటీఆర్ పర్యటించి 103 కోట్లతో 3 లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించడం, ఇందులో రూ.64 కోట్లతో కన్నారం చెరువు ఉండడంతోపాటు కన్నారం నుండి మండల కేంద్రానికి రావడానికి రూ.4కోట్ల27లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి స్పష్టమైన హామీ ఇచ్చారు. కన్నారం గ్రామ అభివృద్ధికి అవకాశం ఉండటంతో మెజారిటీ గ్రామ ప్రజలు వేలేరు మండలంలోనే తమ గ్రామం ఉండాలని కోరుకుంటున్నారు. కేటీఆర్ పర్యటనకు ముందు అక్కన్నపేట మండలంలో ఉండాలని కోరుకున్న ప్రజలు కూడా చాలామంది వేలేరు మండలంలోనే కన్నారం గ్రామం ఉండాలని డిమాండ్ చేస్తున్న పరిస్థితి ఉంది.

వేలేరు మండలంలోనే ఉండాలి



వేలేరు మండలంలోనే కన్నారం గ్రామం ఉండాలని తద్వార సాగునీరు, రవాణా మార్గం మెరుగుపడి తద్వార గ్రామం అభివద్ధి చెందుతుంది. గ్రామ పంచయతీ తీర్మానంతో వేలేరు మండలంలో కలిసామని. ఎలాంటి తీర్మానం లేకుండా అక్కన్నపేట మండలంలో ఎలా కలుపుతారు.

- చెప్యాల బుచ్చమ్మ, ఎంపీటీసీ, కన్నారం

అన్ని సదుపాయాలు మెరుగుపడతాయి




వేలేరు మండలంలో కన్నారం గ్రామం ఉండడం వల్ల విద్య, వైద్య సదుపాయాలు మెరుగయ్యాయని, సాగు, తాగు నీరు కొరత త్వరలో తీరే అవకాశముందని అందుకే వేలేరు మండలంలోనే మా గ్రామం ఉండాలి.

- ఏలబోయిన కొమురయ్య, కన్నారం గ్రామ రైతు కో-ఆర్డినేటర్

మండల, జిల్లా కేంద్రాలు దగ్గర ఉన్నాయి

వేలేరు మండలంలో గ్రామం ఉండటం వల్ల మండల కేంద్రం 10 కి మీ, జిల్లాకేంద్రం హనుమకొండ 40 కి మీలు, దగ్గర వున్నాయి. ప్రజలకు పనులు , విద్యార్థులకు సర్టిఫికెట్ల నిమ్మితం పనులు తొందరగా అవుతున్నాయి. గ్రామంలో అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. సౌకర్యంగా ఉంది. అక్కన్నపేట మండలంలో కలిస్తే మండలకేంద్రంతోపాటు జిల్లా కేంద్రం 70 కి మీ పైగా దూరం అవుతుంది. వివిద పనులకు వెళ్ళే ప్రజలకు కష్టం అవుతుంది. కార్యక్రమంలో ప్రజలు ఇరుగు శ్రీనివాస్, కాసబోని రాజేందర్, జక్కుల రాజయ్య, ముత్యాల సదానందం, జక్కుల గట్టయ్య, గొడుగు శ్రీనివాస్ తదితర ప్రజలు పాల్గొన్నారు.



-సందెబోయిన సంపత్, ఎండీ అజిమియా, గ్రామస్థులు

మతోన్మాద శక్తుల అరాచకాలకు ఐక్యంగా అడ్డుకట్ట వేయాలి

- పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణ యాత్రలు
- కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-భూపాలపల్లి

బీజేపీ పాలిత రాష్ట్రాల మాదిరిగానే మన రాష్ట్రంలో కూడా మతోన్మాద శక్తుల అరాచకాలు పెట్రేగిపోతున్నాయని, ఈ దారుణాలకు రాష్ట్ర ప్రభుత్వం పౌర సమాజం అడ్డుకట్ట వేయాలని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన జిల్లా సదస్సుకు జిల్లా అధ్యక్షుడు ఈసునం మహేందర్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్‌తో కలిసి సంపత్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ ప్లాన్ ప్రకారం దళితులు బలహీన వర్గాలపై భౌతిక దాడులు మూక దాడులు చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దాడుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తుందన్నారు పౌరసమాజం, ప్రభుత్వం ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. ఒక భిన్న అభిప్రాయం వ్యక్తం చేస్తే పోలీసు స్టేషన్ల లోకి చొరబడి వికారాబాద్ జిల్లా యాలాల మండల పోలీసు స్టేషన్ పోలీసుల సమక్షంలో మూక దాడులకు పాల్పడ్డారని చెప్పారు. హన్మకొండలో బైరీ నరేష్ పై పోలీసు వెహికిల్ లోకి జొరబడి పోలీసుల సమక్షంలోనే హత్యాయత్నం కు పాల్పడ్డారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి మతోన్మాదగా శక్తులను అడ్డుకోవాలన్నారు రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలన్నారు. పూలే అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని మార్చి ఏప్రిల్ మాసాలను మహనీయులుగా మాసాలుగా పాటించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ కోసం రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి బైక్ యాత్రలు పూలే అంబేద్కర్ జాతరలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. లక్షలాది కరపత్రాలు వేసి దళితులను చైతన్యపరచాలన్నారు. గ్రామ గ్రామాన పూలే అంబేద్కర్ జయంతుల సందర్భంగా సాంస్కతి ఉత్సవాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు మెడికల్ క్యాంపులు ,శ్రమదానాలు ,పండ్ల పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో దళితులకు ఇచ్చిన వాగ్దానాలైనా దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వంటి వాగ్దానాలను అమలు చేయాలన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలన్నారు పట్టాలు ఇవ్వాలన్నారు మార్చి 8న అంతర్జాతీయ మహిళా రాష్ట్ర దినోత్సవాన్ని జిల్లా జరపాలని జిల్లాకమిటీ సమావేశం పిలుపునిచ్చిందన్నారు. వరంగల్‌లో జరిగిన గిరిజన వైద్య విద్యార్థి ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని, ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ గ్రేడ్ వన్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో జిల్లా కమిటీ సభ్యులు శ్రీధర్, రమేష్, రాజయ్య, సదయ్య, శంకర్, మల్లేష్, సుమన్, సారయ్య, ఓదేలు, రాజు, చిరంజీవి, రఘుపాల్, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాళేశ్వరం బస్టాండ్ వద్ద కాటారం మండలం జాదరావుపేట గ్రామానికి చెందిన చింతకింది సంజీవ్(40) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. వివరాల్లోకెళ్తే.. జాదరావుపేట గ్రామానికి చెందిన సంజీవ్ సుతారి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో పని చూసుకోవడానికి పరకాల గ్రామానికి వెళ్ళి సుతారి పని ఒప్పందం మాట్లాడుకున్నాడు. తిరిగి శుక్రవారం ఉదయం తన భార్య చింత కింది లక్ష్మితో మాట్లాడి కాళేశ్వరం వెళ్లి గంగ స్నానం చేసుకుని వస్తానని వెళ్లాడు. కాలేశ్వరం బస్టాండ్‌లో గుండెపోటుతో మృతి చెందాడని భార్యలక్ష్మి తెలిపింది. జాగారావుపేట సర్పంచ్ రాజయ్య సంజీవ్ విషయం తెలుసుకుని బాధిత కుటుంబ సభ్యులకు తెలుపగా కుటుంబ సభ్యులు కాలేశ్వరం గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

నవతెలంగాణ కాజీపేట



రక్తదానం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ బారి అన్నారు. కాజీపేట దర్గా నందుగల హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బీయాబానీ దర్గాలో పీఠాధిపతి కుస్రు పాషా ఆధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఏ బరి హాజరై దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఆపదలో ఉన్నవారి ప్రాణా లను కాపాడేందుకు రక్తదానం అవసరమన్నారు. దర్గా పీఠాధిపతి ఖుస్రో పాషా మాట్లాడుతూ వందలాది మంది యువత రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ నుంచి విచ్చేసిన అబు అయిమల్ డాక్టర్స్ బృందానికి కతజ్ఞ తలు తెలిపారు. కాజీపేట సీఐ మహేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అనిసూర్ రషీద్, పీస్ కమిటీ ప్రెసిడెంట్ సర్వర్ సయ్యద్, షైక్ మహిమూద్, సోని, కళ్యాణ్, రంజిత్, రోహిత్,సాగర్ పాల్గొన్నారు.

2019 మోటార్ వెహికల్ చట్టాన్ని రద్దు చేయాలి

- ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్(సీఐటీయూ)



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్ యూనియన్(సీఐటీయూ) హన్మకొండ మండల ప్రథమ మహాసభ హనుమకొండ రాంనగర్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం గోపరాజు యాకయ్య, జన్ను రవి, అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా యూనియన్ హనుమ కొండ జిల్లా అధ్యక్షుడు జి ప్రభాకర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య పాల్గొని మాట్లాడారు. 2019 లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన మోటార్ వెహికల్ చట్టం ఆటో అండ్ ట్రాలీ గూడ్స్, లారీ, డీసీఎం బస్సులు లాంటి డ్రైవర్స్ అందరికీ గొడ్డలిపెట్టుగా మారిందని అన్నారు. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం వల్ల ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ ఇబ్బందులు ఎదు ర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఓలా, ఉబర్ లాంటి యాప్ తెచ్చి ఆటో ఇతర టాక్స్ డ్రైవర్స్ అందరూ ఈ యాప్ కను గుణంగా అందులో చేరి తమ వాహనాలను నడపాలంకటే ఆటో ట్రాలీలు తమకు స్వతంత్రత లేకుండా పెద్దపెద్ద కంపెనీల కింద అతి తక్కువ వేతనాలు, బానిసల లాగా పని చేయాల్సి వస్తుందని అన్నారు. డ్రైవింగ్ లైసెన్సు, ఫిట్నెస్, గ్రీన్ టాక్స్ పేరుతో కార్మికుల మీద విపరీతమైన టాక్స్ వసూలు చేస్తూ ఆటో ఇన్ ట్రాలీ డ్రైవర్స్ పై భారాలు మోపుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా సీఐటీయూతో పాటు అనేక యూనియన్లు పెట్రోల్ డీజిల్ చార్జీలను జీఎస్టీ పరిధిలోకి తేవాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. అలాగే భవన నిర్మాణ, ఇతర కార్మికుల లాగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం హనుమకొండ మండల ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గోపరాజు యాకయ్య, కార్యదర్శిగా ఇమ్మడి సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గణేష్, కోశాధికారిగా బానోతు క్రిష్ణ, మొత్తం 23 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మున్నూరు కాపు సంఘం జర్నలిస్ట్ ఫోరం 2023 డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ- ములుగు


తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆదేశాల మేరకు టిఎంకేజేఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తూడి జనార్ధన్ పటేల్ సూచనలతో జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ ఆధ్వర్యంలో ఆదివారం 2023 డైరీని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కటికం పెంటయ్య మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడాకుల అశోక్ కలిసి ములుగు పట్టణంలో స్థానిక గాంధీ పార్క్ నందు ఆదివారం డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు నెల్లెళ్ళ కుమారస్వామి మృతి మున్నూరు కాపులకు తీరని లోటని అన్నారు. మున్నూరు కాపు సంఘం నాయకులు ఉమ్మడి జిల్లా నాయకులు అశోక్ పటేల్, భద్రాచలం నియోజకవర్గం దినపనేని వెంకటేశ్వర్లు, జిల్లా రిపోర్టర్లు, సంఘం నాయకులు చింతనిప్పుల బిక్షపతి, సిరికొండ బలరాం, గంద శీను, జక్కుల శ్యామ్, రాంబాబు, సాంబశివరావు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

యువ కవికి సన్మానం



నవతెలంగాణ-రేగొండ

సమాజం పట్ల ఎప్పటికప్పుడు వ్యాసాలు రాస్తూ సమాజ సేవలో నిమగ్నం అవుతున్న మం డలంలోని రేపాక గ్రామానికి చెందిన వెంగళ రణధీర్‌ను సన్మానించారు. ఆదివారం కరీంనగర్ జిల్లాలోని ప్రెస్ క్లబ్‌లో జరిగిన కవి సమ్మేళనంలో రణధీర్‌ను కరీంనగర్ జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ గణపతి, సామాజిక తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజేశం, రాష్ట్ర సహా అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి ప్రశంసా పత్రం అందజేసి మెమెంటో ఇచ్చి సన్మానించారు.




అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2 జయశంకర్-భూపలపల్లి, ములుగు, హనుమకొండ

సోమవారం 06 మార్చి 2023



దేవాలయ వంటగది నిర్మాణానికి దాతల విరాళం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో వంట గది నిర్మాణం కోసం ఆదివారం పబ్బా శంకర్ దంపతులు రూ.10000 తాళ్ళపెల్లి లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు టీ గోవర్దన్ రూ.13000 ఆలయ కమిటీకి అందచేసారు.



మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్ ఏర్పాటు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం కాలేశ్వరంలో మున్నూరు కాపు సత్ర భవనం ఏర్పాటు కోసం కాళేశ్వరం శ్రీ ముక్తేశ్వర స్వామి మున్నూరుకాపు నిత్యాన అన్నదాన ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుల మొదటి సమావేశం ఆదివారం కాళేశ్వరంలో ఏర్పాటు చేశారు. చైర్మన్ బండిసంజీవ్ పాల్గొని మాట్లాడారు. మే గానీ జూన్‌లో గానీ 5000 మంది తో భూమి పూజ కార్యక్రమం చేయాలని ట్రస్ట్ సభ్యులు తీర్మానం చేయనున్నట్టు తెలిపారు. 2023 సంవత్సరం లోపే సత్ర భవనాన్ని పూర్తి చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బండి సంజీవ్, వైస్ చైర్మన్ చింతపండు మహేందర్ పటేల్ ట్రెజరీ ముకుంద అనిల్ పటేల్, ట్రస్టు బోర్డు మెంబర్స్ తొగరి సురేష్, చిట్టెంపల్లి అనిల్ కుమార్, సాగర్ల రాజు, తొగరి రాజకుమార్, కోటేశ్వర్ పాల్గొన్నారు.



పీవీ మల్లారెడ్డికి రెడ్డి సంఘం సత్కారం

నవతెలంగాణ-ఆత్మకూర్

వరంగల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బొల్లెద్దు మల్లారెడ్డి నియమితులైన సందర్భంగా ఆదివారం ఆత్మకూరు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామం నుండి వరంగల్ జిల్లా కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియమితులైన మల్లారెడ్డికి అభినందనలు తెలిపారు. ఆయనను పీపీగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ఆత్మకూరు మండలానికే గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్ష కార్యదర్శులు, రేవూరి ప్రభాకర్‌రెడ్డి, జిన్నా రామ కృష్ణారెడ్డి, వంగాల భగవాన్ రెడ్డి, రేవూరి జయపాల్ రెడ్డి, జిన్నా వెంకటరమణారెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అనుదీప్ శర్మకు సువర్ణ కంకణ అవార్డు

నవతెలంగాణ- శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని శ్రీ రాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు తాటిపాముల అనుదీప్ శర్మ 27వ సంవత్సర ఉగాది మహోత్సవ వేడుకలలో సువర్ణ కంకణ అవార్డు అందుకున్నారు. హైదరాబాదులోని హరిహర కళాభవనంలో ఆదివారం సర్ సీవీ రామన్ అకాడమీ (సేవా సాంస్కృతిక సంస్థ) రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో 27వ సంవత్సర ఉగాది మహోత్సవ సువర్ణ కంకణ అవార్డుల సంబరాల వేడుకలు నిర్వహించారు. పెద్దకోడెపాక గ్రామంలోని కాకతీయుల కాలంలో నిర్మించిన శివాలయాన్ని అభివృద్ధి చేయడంలో పురోహితులు అనుదీప్ శర్మ చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డుకు ఎంపికైన అనుదీప్ శర్మకు వీరశైవ వేదిక జ్యోతిష్య పురోహితరత్న ప్రశంసా పత్రాన్ని అకాడమీ అధ్యక్షులు డాక్టర్ విజయకుమార్, అకాడమీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహేంద్రవాడ వెంకటేశ్వరరావు, శ్రీకష్ణ సేవా సంస్థ అధ్యక్షులు, సాలగ్రామ తేజో విభూషణ్ బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీకష్ణ చాముండేశ్వర మహర్షి అందజేశారు. కాగా అనుదీప్ శర్మను సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, ఎంపీటీసీలు వావిలాల వేణుగోపాల ప్రసాద్, మాచర్ల మంగమ్మ రవి, గ్రామ పురోహితులు పన్నాటి జలంధర్, గ్రామస్తులు అభినందించారు.

న్యూ లయోలా హై స్కూల్ 40వ వార్షికోత్సవం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



న్యూ లయోలా హై స్కూల్ మహోత్సవ 23 , 40త్ వార్షికోత్సవ సంద ర్భంగా ముఖ్య అతిథిగా జబర్దస్త్ ఫేమ్ వెంకీ మంకీ దాస్యం విజయభాస్కర్ వివిధ కార్పొరేటర్లు పాల్గొన్నారు. కరస్పాండెంట్ తాడిచెట్టి క్రాంతికుమార్ సుప్రజా కార్తీక్ మరియు తాడిచెట్టు రాజేశ్వరరావు అందరు కలిసి జ్యోతి ప్రజ్వల నతో కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు అందరూ టీచర్లు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అతి తక్కువ ఫీజులో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజం పట్ల అవగాహనతో విద్యార్థులు చైతన్యవంతం చేస్తూ నడిపిస్తున్న విద్యా సంస్థ అని విజయభాస్కర్ వెంకీ మంకీ స్కూల్ యాజమాన్యం అభినందించింది. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎక్కువ చేసి పిల్లల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు.

పొదుపుతోనే అభివృద్ధి : ఎండీ ఉస్మాన్

నవతెలంగాణ-శాయంపేట



ప్రతి ఒక్కరూ తాము సంపాదించిన మొత్తంలో కొద్ది పాటి డబ్బులను పొదుపు చేసుకున్నట్లయితే భవిష్యత్తులో ఉపయోగపడతాయని, పొదుపుతోనే అభివృద్ధి ఉంటుందని పురుషుల పొదుపు సంఘం సమితి అధ్యక్షుడు ఎండీ ఉస్మాన్ అన్నారు. మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర పురుషుల పొదుపు సంఘం 18వ వార్షిక మహాసభ ఆదివారం సంఘం అధ్యక్షుడు పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా సంఘం నివేదికను చదివి విని పించారు. పురుషుల పొదుపు సంఘం 105 మంది సభ్యులతో 10,500 నిధులతో 2005 లో ప్రారంభమై, ప్రస్తుతం 266 మంది సభ్యులతో సొంత భవనం కలిగి 56 లక్షలు నిధులతో ముందుకు దూసుకెళ్తోందని తెలిపారు. సంఘ సభ్యులందరూ సంఘటితంగా కలిసి సంఘం అభివద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం అధ్యక్షుడిగా పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చిలుకల రాజన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘం పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక ద్రోహి.. మోడీ గో బ్యాక్

- ఏఐటీయూసీ స్టేట్ ప్రెసిడెంట్ ఎండి యూసఫ్
- గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,
- జాతీయ నాయకులు బోస్





నవతెలంగాణ-కోల్‌బెల్ట్

ఎంతో కాలంగా పోరాటాలు నిర్వహించి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా మార్చి కార్మిక ద్రోహిగా మోడీ నిలిచారని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్, గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జాతీయ నాయకులు బోస్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంజూరు నగర్ లోని 1000 కోటర్స్ సింగరేణి కమ్యూనిటీ హాల్లో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం యూనియన్ రాష్ట్ర రెండో మహాసభలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ముందుగా మిరియాల రంగయ్య ఈ సందర్భంగా అరుణ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం అమరుల స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు నివాళులర్పించారు. ఈ మహాసభలకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న పదకొండు డివిజన్లోని ఉన్న కాంట్రాక్టు కార్మికులు సుమారు 500 మంది పాల్గొన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం యూనియన్ మహాసభలతో ఈ ప్రాంతమంత ఎరుపు రంగుగా మారింది. వందలాదిమంది కార్మికులు ఈ సభలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ.. దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోడీని గద్దె దించేంతవరకు కార్మికులత ఐక్య పోరాటాల సిద్ధం కావాలన్నారు. మోడీ ప్రభుత్వం ఆదానే అంబానీలకు కొమ్ముకాస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా పెట్టుబడుదారులకు కట్టబెడుతుందన్నారు. ఆదానీ, అంబానీ ఆస్తులను జాతీయం చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మిక హక్కులను శ్రమను దోచుకుంటున్నారని మండిపడ్డారు. కాంట్రాక్టు కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నాయన్నారు. ప్రధాని మోడీని గద్దె దించేంతవరకు పోరాటాలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో 2014 తెలంగాణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ చేసి వారికి కనీస వేతనాల అమలు చేస్తానని ఒక్క హామీను నెరవేర్చలేదన్నారు. కార్మిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కార్మిక హక్కులు ఏఐటీయూసీ ద్వారానే సాధ్యమని అన్నారు. అనంతరం భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలపై కార్మిక సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ మహాసభల్లో మిరియాల రంగయ్య, సారయ్య వైవి రావు, వీరభద్రయ్య, బాజీ సైదా, ఎల్ ప్రకాష్ ,ఉష్క సమ్మయ్య, రామ్ గోపాల్, వీరస్వామి, మడ్డి ఎల్లయ్య, కిషన్ రావు, మోట పలుకుల రమేష్, కొమురయ్య, కిష్టపర్, తిరుపతి, సత్యనారాయణ, మల్లికార్జున్, క్యాత్రజు సతీష్, వెంకటలక్ష్మి, కనకతార, బుర్ర వీరేశం, పోశం, సురేష్, సతీష్, రమేష్, 500 మంది కార్మికలు నాయకులు పాల్గొన్నారు.

సమస్యలుంటే తెలపాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-కన్నాయిగూడెం



మండలంలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ముఖ్యకర్తల సమావేశం జరిగింది. రైతు బంధు సమితి ములుగు జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య హాజరుకాగా వారు మాట్లాడారు. మండలంలో జరిగే అభివృద్ధి పను లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చాలని అన్నారు పార్టీ కార్యకర్తలు నిరుత్సాహ పడకుండా పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడాలని అన్నారు.పార్టీ ప్రధాన కార్య దర్శి పూజారి, మండల ఉపాధ్యక్షుడు చిలుముల రాంబాబు, సత్యనారాయణ మండల సీనియర్ నాయకులు కావేరి చిన్ని కృష్ణ, తడకల మధుకర్, రాంబాబు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మావూరి గారి వెంకటయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు తిరుపతి ప వెంకటయ్య , దేవర సుధాకర్ వాసంపెల్లి రాంబాబు,సర్పంచ్ ప్రభాకర్ , ముత్తయ్య పాల్గొన్నారు.

నల్లెల్ల కుమారస్వామికి కాంగ్రెస్ ఘన నివాళి

నవతెలంగాణ- తాడ్వాయి



ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెల కుమార స్వామి దశదినకర్మకు ఆదివారం ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి బొల్లు విజయ దేవేందర్ ల అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. మొదట నల్లెల కుమారస్వామి చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నల్లెల కుమారస్వామి కాంగ్రెస్ పార్టీకి, పేద ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నల్లల కుమారస్వామి మతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, కామారం సర్పంచ్ రేగ కళ్యాణి, రంగాపూర్ సర్పంచ్ అశ్విని సూర్యనారాయణ, జిల్లా సీనియర్ నాయకులు ఆరెం లచ్చు పటేల్, మాజీ సర్పంచులు లంజపెల్ల నరసయ్య, బెజ్జూరి శ్రీనివాస్, ముజఫర్, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చెర్ప రవీందర్, సింగిల్ విండో డైరెక్టర్ మల్లన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడి ముత్తయ్య వెంకటనారాయణ బానిస సమ్మయ్య దుబ్బాసి సుధాకర్ పురుషోత్త నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

నవతెలంగాణ-పరకాల

రాజుపేట లోని 18 వ వార్డులో బొట్ల రాజయ్య ఇటీవల మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని కౌన్సిలర్ రాజు పరామర్శించి భరోసా కోసం 50 కిలోల బియ్యం అందజేశారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశం సారం మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకష్ణ ,వైస్ చైర్మన్ రేగురు జయపాల్ రెడ్డి సహకారంతో బియ్యం అందజేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ నుండి సహాయ, సహకారాలు అందేలా చూస్తామని భరోసా కల్పించారు. సెల్ పట్టణ అధ్యక్షుడు శనిగరంశ్రీనివాస్, వార్డు అధ్యక్షుడు ఏకు రఘుపతి, పట్టణ సంయుక్త కార్యదర్శి బట్టు రవి, నాయకులు మేకల దేవయ్య కుటుంబ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు .

మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ -మహాముత్తారం

మనస్థపానికి గురై మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే... బోర్లగూడెంకు చెందిన గుంజ సరోజన భర్త వెంకటయ్య(55) దంపతులు. వీరికి ఇద్దరు సంతానం. కాగా ఆర్థిక పరిస్థితి సరిగా లేదు. వెంకటయ్య మద్యానికి బానిసై కుటుంబ పోషణ పట్టించుకోకపోయేసరికి భార్య సరోజన మందలించేది. అయినప్పటికీ భర్తలో ఎలాంటి మార్పు రాకపోవడంతో సరోజన మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కొడుకు గుంజ మహేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ దాసరి తెలిపారు.

ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-రేగొండ



అనుభవం లైసెన్స్ లేని డ్రైవర్లతో తక్కువ జీతాలతో వాహనాలు నడిపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా నాయకు లు పసుల వినయ్‌కుమార్ మండిపడ్డారు. మండ లంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వినయ్‌కుమార్ మాట్లాడారు. రెండు రోజుల క్రితం మండలంలోని రాయపల్లి గ్రామానికి చెందిన దాసరి రాజిరెడ్డి పని నిమిత్తం రేగొండకు తన టీవీఎస్ ఎక్సెల్ బండి పై వచ్చి ఎరువుల బస్తాలు వేసుకొని తిరిగి వెళ్తున్న క్రమంలో రంగయ్యపల్లి గ్రామంలో రేగొండ రెడ్డి చికెన్ సెంటర్‌కు సంబంధించిన బులోరా వాహనం ఎదురుగా ఢీకొట్టడంతో రాజిరెడ్డి రెండు కాళ్లు పూర్తిగా విరిగి తలకు బలమైన గాయాలు అయ్యాయన్నారు. దీంత ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు మృతిచెందడం బాధాకరమని అన్నారు. రెడ్డి చికెన్ సెంటర్ యజమాని లైసెన్స్ లేని యువకులతో వాహనం నడిపించడం వల్లే ఒక నిండు ప్రాణం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజిరెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని, రెడ్డి చికెన్ సెంటర్ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేయాలని కోరారు.



ఆకుల ప్రవీణ్‌కు వైభవ్ సామ్రాట్ బిరుదు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రం లోని ప్రేమ నగర్ లోగల షిరిడి సాయిబాబా మందిరం ఆలయ వ్యవస్థాపకులు ఆకుల ప్రవీణ్ కుమార్‌కు వాస్తు జ్యోతిష్యంలో వైభవ సామ్రాట్ బిరుదు లభించింది. దక్షిణ భారత దేశంలో పేరెన్నిక గన్న ప్రముఖ సేవా సాంస్కృతిక సంస్థ సివి రామన్ సంస్థ వారు సికింద్రాబాదులోని హరిహర కల భవనంలో సినీ నటుడు హీరో సుమన్, సాయి కిరణ్ చేతుల మీదుగా ఆయనను సన్మానించి స్వర్ణ కంకణం బహూకరించి వైభవ సామ్రాట్ బిరుదుతో సన్మానించారు. ఆదివారం ప్రవీణ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఈ బిరుదు అంకితం చేసినందుకు సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సూరారంలో కబడ్డీ అసోసియేషన్ పోటీలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మహద్ వజీర్ ఖాన్ మెమోరియల్ ఇంటర్ జోనల్ కం డిస్ట్రిక్ కబడ్డీ ఛాంపియన్ ఆర్గనైజేషన్, హనుమకొండ డిస్ట్రిక్ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అజీజ్‌ఖాన్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సూరారం గ్రామంలో కబడ్డీ పోటీలు మాజీ సర్పంచ్ తక్కలపెల్లి సంపత్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. పోటీలో 6 జట్లు పరకాల, భీమదేవరపల్లి, ధర్మసాగర్, హసన్పర్తి హనుమకొండ నుంచి రెండు జట్లు పాల్గొన్నాయి. ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరయ్యారు. స్థానిక సర్పంచ్ సాంబమూర్తి గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ ఆర్థిక సహాయంతో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సారంగపాణి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండలం అధ్యక్షులు గుండేటి సతీష్, ఉప సర్పంచ్ సంకీర్తన ప్రహల్లాదరావు, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి సంపత్ రావు , సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతి కారకులను శిక్షించాలి : ఎస్ఎఫ్

నవతెలంగాణ - ములుగు



విద్యార్థి మృతి కారణమైన ఉపాధ్యాయులను విధుల నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీఎల్ రవి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గోవిందరావుపేట మండలంలో చల్వాయి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి రెండవ తరగతి బాలుడు అల్లం రిషిక్(7) ఉపాధ్యాయుల నిర్లక్ష్యంగా మృతి చెందాడని అన్నారు. పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులతో కలిసి కుంటలో దిగిన రిషిక్ ఈత రాక మృతి చెందాడన్నారు. విద్యార్థులు గతం నుంచే రోజు కుంటకు వెళ్లి ఆడుకునేవారని అన్నారు. విద్యార్థి మృతికి కారణమైన ఉపాధ్యాయులను విధుల నుంచి తొలగించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు,స్వామి, బాలు, శివ కేశవ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



సుధాకర్ రావు మృతి జర్నలకు తీరని లోటు

- ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, సదయ్య

నవతెలంగాణ -హన్మకొండ

సీనియర్ జర్నలిస్టు ఎం సుధాకర్ రావు మతి జర్నలిస్టులకు తీరని లోటు అని వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు సదయ్య అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి మారబోయిన సుధాకర్‌రావు గుండెపోటుతో శనివారం రాత్రి హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికత్సపొందుతూ మృతి చెందాడు. ఆదివారం సుధాకర్ రావు మృతదేహంను జర్నలిస్టుల సందర్శన కోసం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో కొద్ది సేపు ఉంచారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు,బొల్లారం సదయ్య ప్రెస్ క్లబ్ తరఫున రూ.25 వేల ఆర్థిక సహాయం సుధాకర్ రావు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్య క్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, రాష్ట్ర ప్రధన కార్యదర్శి విరహాత్ అలీ, హైద్రా బాద్ ప్రెస్ క్లబ్ కోషాధికారి రాజేశ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గాదిపెల్లి మధు గౌడ్, ఐజేయూ నాయకులు దాసరి కృష్ణారెడ్డి, టీయూడబ్ల్యూజే హన్మకొండ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజి రెడ్డి, తోట సుధాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రామ్ రామ్‌చందర్‌రావు, ప్రధాకార్యదర్శి మట్ట దుర్గ ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆడేపు సాగర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్ష కార్యదర్శిలు పివి మధన్ మోహన్, నారాయణ రెడ్డి, గడ్డం కేశవ మూర్తి, పిన్న శివ కుమార్ ,పెరమాండ్ల వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు. మూడు దశాబ్దాలుగా జర్నలిస్ట్ నాయకునిగా తోటి జర్నలిస్టులకు ఆయన చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ప్రభుత్వం, జర్నలిస్ట్ యూనియన్ పరంగా సుధాకర్‌రావు కుటుంబానికి అందాల్సిన సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.

సుధాకర్‌కు ఘన నివాళి

వరంగల్ ప్రెస్ క్లబ్ లో సుధాకర్ రావు భౌతిక గాయాన్ని అరగంట పాటు ఉంచారు. ఐజేయూ రాష్ట్ర నాయకులు విరాహత్ అలీ హాజరై నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుధాకర్ రావు మృతి ఐజేయూకి తీరని లోటు అని తెలిపారు. సీనియర్ పాత్రికేయులు ఐజేయూ జాతీయ నాయకుడు దాసరి కృష్ణారెడ్డి, మదన్ మోహన్, ఐజేయూ హనుమకొండ జిల్లా రాజిరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, సదయ్య సీనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



మహిళలపై దాడులను అరికట్టాలి : జయశ్రీ

నవతెలంగాణ కాజీపేట

ఇటీవల మహిళలపై జరుగుతున్న దాడులను అరికడుతూ దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జిల్లా అధికారిని పి జయశ్రీ అన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకుని మరణించిన ప్రీతికి మహిళా దినోత్సవం అంకితం చేస్తూ మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రం నుండి మడికొండ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ప్రీతికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయ శ్రీ మాట్లాడుతూ ఇటీవల మహిళలపై అనేక దాడులు జరుగుతున్నాయని మహిళలు ఆత్మహత్యలకు పాల్పడకుండా ఎలాంటి సమస్య అయినా ఎదురించి ముందుకెళ్లాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణ సిబ్బంది హేమారాణి, అకౌంటెంట్ మంజుల, సూపర్వైజర్ ప్రత్యూష, ఇన్స్పక్టర్ కస్తూరి, హఫీజ్, కళ్యాణ్, మధు, యాదగిరి, హేమలత, సరోజ, పుష్పలీల విద్యార్థులు పాల్గొన్నారు.



గౌతమ్ జూనియర్ కాలేజ్ ఫేర్వెల్ డే

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గౌతమ్ జూనియర్ కాలేజ్ ఫేర్వెల్ డే సందర్భంగా ఆదివారం భీమవరంలోని జగతి గార్డెన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థులు రెండవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్స్ మాట్లాడుతూ కాలేజీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్స్ సందరాజు సంతోష్, మంతెన బిక్షపతి, గొట్టే లక్ష్మణ్, బండి పరశురాం, మల్ల ధనుంజయ్, అంబీర శ్రీకాంత్, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీల ప్రధాన శత్రువు బీజేపీ : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ- హన్మకొండ



అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని ఎస్సీలు మాట ఇచ్చి నేడు వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టకుండా చట్టబద్ధత కల్పించకుండా బీజేపి మోసం చేస్తోందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఏప్రిల్ 4న నిర్వహించే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ దిగ్బంధం విజ యవంతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మాదిగల సంగ్రామ పాద యాత్రలలో భాగంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22న ధర్మసాగర్ మండలంలో ప్రారంభమైన పాదయాత్ర 12 వ రోజు ఆదివారం హన్మకొండ అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంద రాజు ఆధ్వర్యంలో పాదయాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జన్ను దినేష్ మాట్లాడుతూ 2 దశాబ్దాలుగా వర్గీకరణ పోరాటానికి మద్దతు తెలుపుతూ వచ్చి 100 రోజుల్లో వర్గీకరణ చేసి న్యాయం చేస్తామని చెప్పి మోసగించిందన్నారు. దీంతో రిజర్వేషన్ వాట రాకుండా విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో వెనకబడి పోతున్నారన్నారు. ఏప్రిల్ 4 న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను లక్షలాది మంది దళితులు పాల్గొని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంద రాజు, ఎంఎస్పి జిల్లా ఇంచార్జి గంగారపు శ్రీనివాస్, ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్స్, పల్లె ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

3

జయశంకర్-భూపాలపల్లి, ములుగు, హనుమకొండ

సోమవారం 06 మార్చి 2023





కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మాటలు నమ్మొద్దు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు నమ్మొద్దని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాణీకు రావు ఠాక్రే ఆదేశాల మేరకు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు పిలుపు మేరకు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గాంధీ భవన్ వేదికగా ఆదివారం రాష్ట్ర స్థాయి ప్లీనరి సమావేశం నిర్వహించారు. డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, కాటారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట రాజబాబు,పలిమేల,మహాదేవ్ పూర్,మహా ముత్తారం మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. కాశీ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ చేపట్టిన 4వెల కిలోమీటర్ల జోడో యాత్రలో భాగంగా హాత్ సే హాత్ జోడో యాత్రను ఇంటింటా తీసుకుపోయి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను చేస్తున్న మోసాలు,అబద్దాలపై విస్తతంగా ప్రచారం చేయడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల ఋణమాపి,దీపం పథకం కింద రూ.500కే వంట గ్యాస్,పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు, గ్రూపు మహిళలకు రుణాలు,కౌలు రైతులకు సంవత్సరానికి రూ. 15వేలు, రెండు లక్షల ఉద్యోగాలు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, న్యాయ వాదులకు, జర్నలిస్టులందరికి న్యాయం జరుగుతుందని చెప్పారు.

నిబంధనలకు విరుద్ధంగా చెక్ డ్యామ్ నిర్మాణం ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మానేరు, చిన్న చిన్న వాగులపై వృథాగా పారుతున్న జలాలను కట్టడి చేస్తూ భూగర్భజలాలను పెంచుతూ రైతులకు సాగు, తాగు నీటి సమస్యలను తీర్చాలనే లక్ష్యంతో మానేరు, వాగులపై తెలంగాణ ప్రభుత్వం చెక్ డ్యామ్‌ల నిర్మాణాలు చేపడుతోంది. గుత్తేదారుల కక్కుర్తి, పనులపై పర్యవేక్షణ లేకపోవడంతో కోట్ల ప్రజాసొమ్ము దుర్వినియోగానికి గురవుతున్న పరిస్థితి. ఇందుకు మండలంలోని చిన్నతూండ్ల అరేవాగుపై ప్రభుత్వ నిధులు రూ.2.20 కోట్లతో చేపడుతున్న పనుల్లో గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించడంలేదని, ఇష్టారాజ్యంగా పనులు చేపట్టడం నిదర్శనం.

ఇటీవల కొందరు రైతులు సైతం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రాకు ఫిర్యాదు చేసిన గుత్తేదారు పనుల్లో నాణ్యత పాటించడం లేదని పలువురు వాపోతున్నారు. అధికారుల ప్రణాళికల ప్రకారం వాగులో పైన 3 పిట్ల ఇసుక,మధ్యలో 8ఫీట్ల మట్టి,అడుగు భాగంలో బెడ్ కొరకు మరో 12 ఫీట్ల లోతు మొత్తం 23 ఫీట్ల లోతుతో చెక్ డ్యామ్ నిర్మాణం చేయాలి. కానీ గుత్తేదారు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి నిబంధనలకు విరుద్ధంగా చెక్ డ్యామ్ నిర్మాణం చేస్తున్నటు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా నిర్మాణం చేపడితే పది కలాలపాటుగా ఉండాల్సిన చెక్ డ్యామ్ తేలిక పాటి వరదకే మున్నాళ్ల ముచ్చటగా మారే ప్రమాదం ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా చెక్ డ్యామ్ నిర్మాణంపై ఇరిగేషన్ ఉన్నతాధికారులు పట్టించుకోని చెక్ డ్యామ్ నిర్మాణ పనులపై పర్యవేక్షణ చేపట్టి పనుల్లో గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని మల్లారం, చిన్నతూండ్ల గ్రామస్తులు కోరుతున్నారు.







పనులపై కలెక్టర్ పిర్యాదు

-అవిర్నేని అచ్యుత్ రావు, రైతు

చెక్ డ్యామ్ పనుల్లో గుత్తేదారు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ఇటీవల కలెక్టర్ కు పిర్యాదు చేశాము. గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పనులు చేస్తున్నాడు.అలాగే ప్రక్కనున్న పొలాలు,మిర్చి తోటలు దుమ్ముతో దెబ్బతింటున్నాయి.

నిబంధనల మేరకే నిర్మాణం

-ఇరిగేషన్ ఏఈ

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే చెక్ డ్యామ్ పనులు కొనసాగుతున్నాయి.అరేవాగుపై 49 మీటర్ల పొడవుతో, ఇసుక నుంచి భూమి అడుగు వరకు 18 పిట్ల లోతుతో సేడ్ కటాప్ వాల్స్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అలాగే ఒక లోడర్ లో 8 బస్తాల సిమెంట్ ,4 బస్తాల ఇసుక, 5 బస్తాల కంకర తో అడుగు భాగంలో నిర్మాణం చేయిస్తున్నాం.పైకి పనులు వస్తుంటే ఇంకా ఒక బస్తా సిమెంట్ వెయిస్తాం. గుత్తేదారు నిబంధనలు పాటించకుంటే చర్యలతోపాటు బిల్లులు చేయం.



కళ్యాణ మహొత్సవం, అన్నదానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి కళ్యాణం జరిగి ఆదివారం నాటికి పదహారు రోజుల అయింది. ఈ సందర్భంగా ప్రధాన ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహొత్సవం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎంపీటీసీ సభ్యులు రేవెళ్లి మమత, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, మాజీ ఈవో బి శ్రీనివాస్, నూతన డైరెక్టర్ రామిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వరరావు, ఆలయ అధికారులు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని రాంనగర్ పంచాయతీ ఎల్బీనగర్ గ్రామానికి చెందిన సనప రఘువరన్ ఇటీవల ప్రమాదంలో మృతి చెందాడు. ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్ వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్న లక్ష్మారెడ్డి కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. తాము సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అన్నారు. రఘువరన్ కుటుంబంను అన్ని విధాల ఆదుకుంటామని భరసా ఇచ్చారు. ఆనంతరం రూ.2000లతోపాటు 50కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, మండలం మీడియా కన్వీనర్ పథ్వీరాజ్ ఉట్ల, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి బాబర్, దుంపలగూడెం సర్పంచ్ వాణి రాజు నాయక్, ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాస్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ వి నాగరాజు, సీనియర్ నాయకులు అజ్మీర సురేష్, తదితరులు పాల్గొన్నారు



జాతీయ రహదారిపై ప్రైవేటు వ్యాపారుల సీసీ నిర్మాణాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పోలీస్ స్టేషన్ వెనుక ప్రాంతంలో ఉన్న పెట్రోల్ బంకు వద్ద 163వ జాతీయ రహదారిపై ఆదివారం పెట్రోల్ బంక్ లీజుకు తీసుకున్న వ్యక్తి రహదారికి నిలువుగా స్పీడ్ బ్రేకర్ల సీసీ నిర్మాణాలు చేశారు. పెట్రోల్ బంకులు పనిచేస్తున్న మేనేజర్‌ను వివరణ కోరగా తమ యజమాని రాజిరెడ్డి నిర్మాణం చేపట్టమంటే చేపడుతున్నామని తెలిపారు. సదరు లీజుకు తీసుకున్న రాజిరెడ్డిని ఫోన్‌లో వివరణ కోరగా పస్రా పోలీస్ స్టేషన్ సిఐ శంకర్ స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం చేయమని సలహా ఇచ్చినందున తాను నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. ఇతర జాతీయ రహదారి అధికారులు ఎవరైనా అనుమతించారు అంటే అలాంటిది ఏమీ లేదని తెలిపారు. ఈ విషయమై సీఐ శంకర్ ను వివరణ కోరగా తనకు ఎలాంటి సంబంధం లేదని తను ఎలాంటి నిర్మాణాలు చేయమని చెప్పలేదని చెప్పడం గమనార్హం. ఈ స్పీడ్ బ్రేకర్లు నిర్మిస్తున్న ప్రాంతంలో ఇప్పటికీ ఎనిమిది మంది టు వీలర్ ప్రయా ణికులు ప్రమాదంలో మృతిచెందారు. ఈ విధంగా ప్రతి నెల ఒకరు ఇద్దరు ద్విచక్ర వాహనదారులు మృతి చెందుతూ ఉండడంతో స్పందించిన పోలీసు యంత్రాంగం ఎస్సై కరుణాకర్‌రావు ప్రమాదాల నివారణ కోసం ఇక్కడ భారీకేడ్లతో మూసి ఉంచారు. సదరు బంకు యజమాని తన స్వార్థ ప్రయో జనాల కోసం, వ్యాపారం కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టాలని ఉద్దేశంతో భారీకేడ్లను పక్కకు పెట్టి స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం చేపట్టినట్లు స్థాని కులు తెలుపుతున్నారు. ఈ ప్రాంతంలో పదే పదే ప్రమాదాలు జరుగు తుండడంతో గ్రామస్తులు , పాత్రికేయులు ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి మేరకు పోలీసులు భారీకేడ్లను ఏర్పాటు చేస్తే వ్యాపారం సజావుగా కొనసాగాలని దురుద్దేశంతో నిబంధనలకు విరుద్ధంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తున్నారని పలువురు ఆరపిస్తున్నారు. వెంటనే జాతీయ రహదారి అధికా రులు చర్యలు చేపట్టాలని, లేదంటే ఆందోళన చేస్తామని గ్రామస్తులు తెలుపుతున్నారు.

నాణ్యత లోపంతో కూలిన వాటర్ ట్యాంక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా అటవీ క్షేత్ర కార్యాలయ పరిధి వన్య ప్రాణి విభాగం అధికారుల ఆధ్వర్యంలో గుండ్ల వాగు పక్కనే ఉన్న నర్సరీలో నిర్మించిన వాటర్ ట్యాంక్ కొద్ది నెలల క్రితం కూలిపోయింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికార ఘనం ఊపిరి పీల్చుకున్నారు. గత సంవత్సరంకు ముందు ఈ ట్యాంక్ నిర్మాణాన్ని అధికారులు స్వయంగా మెటీరియల్ తెచ్చి కూలీలతో నిర్మించారు. పక్క నర్సరీలలో ఉన్న ట్యాంకులు పదిలంగా ఉండి ఈ నర్సరీలో నిర్మించిన ట్యాంకు కూలిపోవడంతో సదరు యంత్రాంగం కంగుతింది. దీనిని సవరించుకునే నేపథ్యంలో నిర్మించిన కూలీ మేస్త్రి పై నెంప నెట్టాలని అతని నుండి పరిహారం రాబట్టాలని పస్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికే సదర్ మేస్త్రిని పోలీసులు పలుమార్లు విచారించి మాట్లాడుకోవాలని సూచించినట్లు మేస్త్రి రమేష్ తెలుపుతున్నారు. లేదంటే కేసు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నట్లు వాపోయారు. ఈ సందర్భంగా మేస్త్రి రమేష్ వివరాలు వెల్లడించాడు. రోజువారి కూలీ డబ్బులు తీసుకొని మాత్రమే రమేష్ ట్యాంక్ నిర్మించాడు. ఇందుకు అవసరమైన సిమెంట్ కంకర ఐరన్ తదితర సామాగ్రి అధికారులు తెచ్చారు. నిర్మాణ క్రమంలో ట్యాంకులు క్యూరింగ్ చేసేవారు ఉండేవారు కాదు. దాని వల్ల కూడా దెబ్బతింది. పనిలో ఉన్న సమయంలో రమేష్ ఒక్కోసారి క్యూరింగ్ చేసే వాడు. కన్స్ట్రక్షన్ జరుగుతున్నంతసేపు వాటర్ క్యూరింగ్ చేసే అవకాశం ఉండేది కాదని ఆ తర్వాత కూలీలు ఇళ్లకు వెళ్లిపోయే వారిని ట్యాంకు నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ కూడా వారే సమకూర్చుకున్నారు. ఈ పరిస్థితుల్లో ట్యాంక్ కూలిందని పరిహారం ఇవ్వమని ఒత్తిడి చేస్తున్నారు. దీంతో తరచూ పోలీస్ స్టేషన్కు వెళ్లడం పరిపాటైంది. కేసు పెడతాను అని పోలీసులు అనడంతో రమేష్ మానసిక ఆందోళనకు గురవుతున్నాడు. తన కుటుంబానికి తానే పెద్ద దిక్కునని తనకు ఏమైనా జరిగితే కుటుంబం వీధిన పడుతుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదే విషయమై అటవీ క్షేత్ర అధికారిని వివరణ కోరగా తనే వాటర్ ట్యాంకులు పూర్తిగా నిర్మిస్తానని ముందుకు రావడం జరిగిందని, మెటీరియల్ కూడా అవసరమైన స్థాయిలో అతనే తీసుకువచ్చాడని తాము పేమెంట్ చేయడం జరిగిందని తెలిపడం గమనార్హం. అతని అనుభవ రాహిత్యం వల్లే ఈ సంఘటన జరిగిందని తెలిపారు. తిరిగి మెటీరియల్ అందిస్తామని, తిరిగి నిర్మించాలని కోరుతున్నాం. అంతకంటే ఏమీ లేదని అన్నారు.



ప్రపంచ శాంతికి, సౌభాగ్యానికి మూలం యోగా

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ - పర్వతగిరి



ప్రపంచ శాంతికి,సౌభాగ్యానికి మూలం యోగా అని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్ల వాడ గ్రామం గొట్ల కొండ కొండల మధ్య ఎర్రబెల్లి వారి కుటుంబాల తరపున తరతరాలుగా ఉన్న దాదాపు 180 ఎకరాల భూమిని, కొలను శ్రీ వేంకటేశ్వర స్వామి ట్రస్టు , ఎర్రబెల్లి ట్రస్టు తరపున శ్రీ రామ చంద్ర మిషన్ కు ఆదివారం అప్పగించారు. ఈ మేరకు ఆ భూమికి సంబంధించిన పత్రాలను, మ్యాప్ లను శ్రీ రామచంద్ర మిషన్ కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ యోగా గురువు కమలేశ్ డి పటేల్ దాజీ కి మంత్రి పర్వతగిరిలోని తన స్వగృహంలో అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తరతరాలుగా తమకు వారసత్వంగా వస్తున్న భూమిని తమ ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. యోగా ను విశ్వ వ్యాప్తం చేయాలనే సంకల్పంతోనే తాను ఈ మహాత్కార్యానికి పునుకున్నట్లు మంత్రి చెప్పారు. దాజీ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీ రామచంద్ర మిషన్ ను తెలంగాణలో విస్తరించాలన్న ఆలోచనను మంత్రి ప్రాణ ప్రదం చేశారని అన్నారు. వారి సహకారంతో ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ యోగా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కి, ఎర్రబెల్లి ట్రస్టుకు దాజీ కృతజ్ఞతలు తెలిపారు.

మైనార్టీ వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ - శాయంపేట

మైనార్టీ వికలాంగుల సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని మైనారిటీస్ కమిషన్ చైర్మన్ అన్సరినీ టిఆర్విఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ మున్నా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ చైర్మన్‌గా తారిఖ్ అన్సారీని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నియమిం చారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి (టిఆర్విఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మొహమ్మద్ మున్నా ఆదివారం మైనారిటీస్ కమిషన్ ఛైర్మెన్ అన్సారీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ చేసారు. మైనా రిటీస్ సంబందించిన వికలాంగులకు సమస్యలు చర్చించి, వారికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన అనుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఫోటో నెం.4: విజేతలను అభినందిస్తున్న ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ప్రతినిధి ఆరూరి విశాల్

క్రీడాకారులకు పుట్టినిల్లు ఓరుగల్లు

నవతెలంగాణ-హసన్‌పర్తి

క్రీడాకారులకు పుట్టినిల్లు ఓరుగల్లు అని ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ నిర్వాహకుడు ఆరూరి విశాల్ అన్నారు. మండల పరిధిలో నిర్వహించి కేసీఆర్ క్రికెట్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆదివారం జరిగిన క్రికెట్ పోటీలలో మదు తండా క్రికెట్ క్రీడాకారులు కేసీఆర్ కిట్టును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆదివారం జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో జయగిరి టీం ఆల్ ఔట్ అయ్యి 100 పరుగులు చేయగా మధు తండా క్రీడాకారులు 8 వికెట్ల నష్టానికి 193 పరుగులు చేసి విజయం సాధించినట్లు తెలిపారు. 93 పరుగుల తేడా తో మధు తండా టీం గెలువడం జరిగింది. ఈ సందర్బంగా ఆరూర విశాల్, కార్పోరేటర్ గుగులోతు దివ్యరాణిరాజునాయక్ విజేతలను అభినందించారు.



వేసవి చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చెన్నూర్ గ్రామవాసి, మానవతావాది గఫార్ దాతత్వంతో ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రంను సర్పంచ్ శ్రీపతిబాపు ఆదివారం ప్రారంభించారు. బాటసారులకు ప్రయాణికులకు విశ్రాంతిని ఇవ్వడమే కాకుండా బస్టాండ్ దాహం తీర్చే చల్లని నీరు అవుతుందని సర్పంచ్ అన్నారు. బస్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు చేసన గఫార్‌ను అభినందించారు. దాతలుగా సహకరిస్తామంటే మరిన్ని సేవలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షాహీన్ ఖాన్, నాయకులు మెరుగు లక్ష్మణ్,చిలుక రమేష్, సలీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేకు పరాభవం తప్పదు : కాంగ్రెస్

నవతెలంగాణ - శాయంపేట

బినామీ పేరుతో భూకబ్జాలకు పాల్పడుతూ, పేదల భూమి లాక్కుంటున్నా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ యూత్ నాయకులు మంద శంకర్ అన్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు విసిరిన సవాళ్లను ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి స్వీకరిస్తున్నట్టే చెప్పి, బహిరంగ చర్చకు రావాల్సి ఉంటుందని భయపడి, పోలీసులతో 144 సెక్షన్ విధించి తప్పించుకున్నావని విమర్శించారు. ప్రజల ముందు చెప్పిన మాటలో ఒక్క నిజం ఉందా అని ప్రశ్నించారు. భూ నిర్వాసితులకు ఒక్కో ఎకరానికి బినామీలతో 50 వేల రూపాయలు ప్రజల నుండి వసూలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రజలందరూ అవినీతి, అక్రమాలను గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఓట్లతోనే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూత్ నాయకులు మంద రాకేష్, నవీన్, అభిరామ్, ఏకు సంజయ్, రేణిగుంట్ల అశ్విన్, వంశీ పాల్గొన్నారు.



మహిళల ఆరోగ్యంతోనే మెరుగైన సమాజం

ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ శిరిష

నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిళల ఆరోగ్యంతోనే మెరుగైన సమాజం సాధ్యమని డాక్టర్ శిరిష అన్నారు. మండల కేంద్రంలోని యూపీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ అధ్యక్షతన ధీర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అకృత్యాలు, అన్యాయాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ శిరిష ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలపై సమాజంలో జరుగుతున్న దాడులు, అకృత్యాలు, అత్యాచారాలు, అన్యాయాలను ఎదిరించి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు చైతన్యవంతమైనప్పుడే సమాజంలో జరుగుతున్న దాడులను తిప్పికొట్టవచ్చున్నారు. డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మార్పులకనుగుణంగా మహిళలు మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను, హింసలు, హత్యలను మహిళా సమాజం ఐఖ్యంగా ఎదిరించి దోషులకు శిక్ష పడేలా చేయాలన్నారు. మహిళలు సమాజంలో ఆత్మగౌరవంగా జీవించాలన్నారు. ప్రతి మహిళ తన ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డాక్టర్ మధుచందర్, డాక్టర్ మానస శ్యామల, పీహెచ్ఎస్ స్వర్ణలత, ఫార్మసిస్టు అజిత, డీఈఓ సునిత, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పాఠశాలల రక్షణ మనందరి బాధ్యత'

నవతెలంగాణ-హసన్‌పర్తి

నిరుపేదలు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలల రక్షణ మనందరి బాధ్యత అని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సముద్రాల రాంనర్సింహచారి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-1995 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన గురువులను సన్మానించుకున్నారు. అనంతరం ముఖ్య అతిథి సముద్రాల రాంనర్సింహచారి పూర్వ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ వ్యవస్థను రూపు మాపి అన్ని వర్గాల ప్రజలకు సమాన విద్య అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు నర్సింహం, పూర్వ ఉపాధ్యాయులు చిదర రుద్రయ్య, సమ్మిరెడ్డి, శ్రీధర్‌రాజు, రహీం, వెంకటరమణ, చాయాదేవి, సంపత్‌కుమార్, నరేందర్, రమేష్, పట్టాభి, పూర్వ విద్యార్థులు మమత, తదితరులు పాల్గొన్నారు.

8న ఏనుగల్‌కు మంత్రి కేటీఆర్ రాక

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని ఏనుగల్‌లో ప్రతిమ క్యాన్సర్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ క్యాంపు శిబిరానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాజరై ఉచిత క్యాన్సర్ పరీక్షల క్యాంపు ను ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాసాని వెంకట్ తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు (సోమవారం) స్థల పరిశీలన కోసం పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ రానున్నట్లు వెంకట్ తెలిపారు.

చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయండి : రైతు సంఘం

నవతెలంగాణ - పర్వతగిరి

ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రం లో ఆదివారం సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం మూడు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రావుల రాజు అధ్యక్షతన మండల సదస్సు నిర్వహించారు ఈసంపెల్లి బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కేంద్రం లో బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్షర్యాలిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోవచ్చిన అప్పటి నుండి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు పని భద్రత, కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు, లేకుండా కార్మిక హక్కుల కోసం పోరాటాలు చెయ్యకుండా కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 130 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న ప్రాణ త్యాగాలు చేసి హక్కులు సాధించుకుంటే నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి యజమానులకు, పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తుల కోసం అనుకూలంగా చట్టాలను తీసుకొచ్చి యావత్ కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ప్రక్కన ధరలు ఆకాశాన్ని అంటుతూ పేద ప్రజలు అట్టడుగు కార్మిక వర్గం కొనలేని స్థితిలో ఉన్న దేశంలో ధరల నియంత్రణ లేని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశాన్ని పాలించే నైతిక హక్కు లేదన్నారు. 2023 - 24 బడ్జెట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్న వర్గాలకు తప్ప అట్టడుగున్న పేదలకు కార్మిక వర్గానికి ఎలాంటి లాభం జరగలేదని అన్నారు. 9 సంవత్సరాలుగా వస్తున్న ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నదని, కాబట్టి 2023 ఏప్రిల్ న జరగబోయే ఢిల్లీ సంఘర్షణ ర్యాలీలో కార్మిక వర్గం రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. భారతదేశంలో ఉన్న వ్యవసాయ కార్మికుల పొట్టలు కొట్టే విధంగా గ్రామాల్లో, మండల కేంద్రాల్లో కూలీలకు పని లేకుండా అధునాతన యంత్రాలు తెచ్చి వ్యవసాయ కూలీలకు పని లేకుండా చేసి భూస్వాములకు పెట్టుబడుదారులకు మరింత లాభాలు చేకూర్చే విధంగా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. రాబోయే రోజులలో మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించకుంటే వ్యవసాయ కూలీలకు కార్మిక వర్గానికి రైతాంగానికి ఈ దేశంలో మనగడలేదని హెచ్చరించారు. కార్మిక రైతు కార్మిక రైతు వ్యవసాయ వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ఈ దేశంలో ఉన్న నూటికి ఎనభై శాతం రైతులకు పేద మత తరగతి రైతులు ఉన్నారన్నారు. మోడీ ప్రభుత్వం నల్ల చట్టం తీసుకొచ్చి రైతులకు స్వేచ్ఛ మార్కెట్ లేకుండా పెట్టుబడుదారులతో కార్పొరేట్ శక్తులు లాభాలు చేకూర్చే యత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాదాసి యాకూబ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మాంకాలి సాయిబాబా,సి ఐ టి యు మండల కన్వీనర్ జిల్లా రమేష్, చెవ్వ వెంకటేశ్వర్లు, కొమురయ్య, శ్రీనివాస్, నారాయణ, సత్యనారాయణ, స్వామి, ఐలయ్య పాల్గొన్నారు.

కరాటే ఆత్మ రక్షణకు దోహదపడుతుంది : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ- పరకాల



కరాటే వ్యక్తి అంతరాత్మ, ఆత్మ రక్షణకు దోహదపడుతుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక మయూరి గార్డెన్లో క్రియేటివిటీ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కరాటే టోర్నమెంట్ను ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడారు. కరాటే నిర్వహించే క్రియేటివిటీ యాజమాన్యాన్ని అభినందించారు. 30 సంవత్సరాల నుండి ఎంతోమందికి కరాటే మెలకువలను నేర్పి వారికి మరో ధైర్యాన్ని కల్పించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కరాటే టోర్నమెంట్ లో మొదటి బహుమతి గెలుపొందిన విద్యార్థులకు 5000 నగదు బహుమానం అందజేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కరాటే నిర్వాహక యాజమాన్యం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని సత్కరించారు. స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి జైపాల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

'విలువతో కూడిన జర్నలిజంతోనే సమాజ వికాసం'

నవతెలంగాణ-హసన్‌పర్తి

విలువతో కూడిన జర్నలిజంతోనే సమాజ వికాసమని వరంగల్ స్పాట్ వాయిస్ ఎడిటర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. నగరంలోని రాంనగర్‌లో వరంగల్ స్పాట్ వాయిస్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, నవతెలంగాణ రిపోర్టర్ కందుకూరి సంజీవ్ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిజం వృత్తికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకొని ఉందన్నారు. సమాజ విలువలకు కట్టుబడి జర్నలిస్టులు పనిచేసి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలవాలన్నారు. ఎల్లో జర్నలిజంతో సమాజ వికాసానికి ముప్పు రాకుండా చూడాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. డైరెక్టర్‌లు నాగరాజు, ధనుంజయ, రవిందర్, జర్నలిస్టులు ప్రశాంత్, రంజాన్, రమేష్, వెంకటేశ్వర్లుగౌడ్, ఉమేష్, రాజు, శ్రీనివాస్, కుమార్‌యాదవ్, మొగిళి, సునిల్‌యాదవ్, వెంకట్‌చౌదరి, గణపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని చింతనెక్కొండలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులు ఆరుగురికి రూ.200000 విలువైన చెక్కులను సర్పంచ్ గటిక సుష్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాశంశెట్టి రఘు,వార్డు సభ్యులు పసునూటి రజిత - రాజు, యూత్ అధ్యక్షులు మడూరి రాము, నాయకులు రంజిత్ లబ్దిదారులు పాల్గొన్నారు.

పోరాటాల తోనే భూమిని సాధించుకుంటాం

నవతెలంగాణ - చేన్నారావుపేట

పేద ప్రజలకు భూమి కావాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చెన్నారావుపేట మండలం ప్రధాన కార్యదర్శి మొగులోజు శారద అన్నారు. మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గుడిసె వాసుల సమావేశంలో శారద మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములలో పేద ప్రజలు ఉండటం కోసం గుడిసెలు వేసుకుంటే దౌర్జన్యంగా తొలగిస్తున్నాయని అన్నారు. పేద ప్రజలకు అండగా ఎర్ర జెండా ఎప్పుడూ ఉంటుందని అన్నారు. అధికార ఆండతో వందల ఎకరాల భూములను కబ్జా చేసిన కబ్జాదారులను మాత్రం పట్టించుకోరని అన్నారు. ప్రజలకు కనీసం ఉండడానికి గూడ, కనీస సౌకర్యాలు కల్పించే పరిస్థితిలో ఈ ప్రభుత్వాలు లేవని వారు మడిపడ్డారు. గుడిసెలు వేసుకున్న ప్రతి పేద కుటుంబానికి స్థలం కేటాయించి అందులో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. భూమి కోసం మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సంఘం మండల అధ్యక్షులు పసునిటి స్వామి, పోగుల అశోక్, మంజుల, కొయ్యడి జ్యోతి,బర్ల అలివేలు, రాధా,కౌసల్య, కొమరమ్మ పాల్గొన్నారు.

నాగరాజుపల్లెలో ఉచిత వైద్య శిబిరం


నవతెలంగాణ-నల్లబెల్లి

జనత హాస్పిటల్ హనుమకొండ వారు నాగరాజు పల్లె సర్పంచ్ గోనె శ్రీదేవి ప్రోత్సలంతో గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రజలకు డాక్టర్ గోనె వంశీకృష్ణ, శరణ్యలు బిపి, షుగర్, ఇతర రక్త పరీక్షలు చేసి ఉచిత మందులను అందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది సుమ, శ్రావణ్, వినయ్, ఉమేష్, శ్రీధర్, యువజన సంఘం బాధ్యులు రాజు, మహేందర్ అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. నాగరాజు పల్లె గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు జనత హాస్పిటల్ యజమాన్యానికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

జలాశయాలల్లో నీళ్లను నింపాలి

నవతెలంగాణ - నర్మెట్ట


జలాశయాలల్లో నీళ్లను నింపాలి మండల రైతులు కోరారు. ఆదివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును తొర్రూరు లోని వారి క్యాంప్ కార్యాలయంలో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నర్మెట్ట మండలం లోని గండిరామవరం,బొమ్మకూర్ రిజర్వాయర్లు పూర్తిగా డెడ్ స్టోరేజ్ కావడంతో రిజర్వాయర్ పరిధిలోని చుట్టు పక్కల గ్రామాలు హన్మంతాపూర్, బొమ్మకుర్, మల్కపెట్ , మచ్చు పహాడ్, ఏర్రగొల్లపహాడ్, అడవి కేశాపుర్, గానుగుపహాడ్ తదితర గ్రామాల రైతుల పొలాలు నీరు లేక ఎండి పోతున్నాయని వాపోయారు. 50 మంది రైతులు సర్పంచ్‌లతో కలిసి తమ బాధలు మంత్రికి విన్నవించామన్నారు. స్పందించిన మంత్రి ఈ నెల 9వ తేదీన నుంచి అన్ని రిజర్వాయర్లను నింపుతామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక





మోడీ అంటేనే పేదలను దోచుకునే ప్రధాని

నవతెలంగాణ- మట్టేవాడా

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా కరీమాబాద్ సిపిఎం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎస్బిఐ బ్యాంక్ వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఖాళీ సిలిండర్లకు పూలదండలు వేసి కట్టెల పోయి పెట్టి వంటలు చేస్తూ మహిళలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కర రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ఏడుసార్లు గ్యాస్ ధరలు పెంచిందన్నారు. 2014లో రూ.414 ఉన్న గ్యాస్ ధర క్రమక్రమంగా పెంచుతూ వస్తోందన్నారు. కమర్షియల్ కు రూ.350 , ఇంట గ్యాస్‌కు రూ.50 చొప్పున పెంచిందన్నారు. ఇప్పటికే పెరిగిన ధరలకు అనుకూలంగా పేద మధ్యతరగతి సామాన్య ప్రజలు కొనలేని స్థితిలో దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారన్నారు. ఇప్పటికే అనేక రకాల నిత్యవసర సరుకుల ధరలు పెంచి నడ్డి విరిచిందన్నారు. మళ్లీ ధరలు పెంచి ప్రజలను ముంచుతందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ఆదాని అంబానికి కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్న పరిస్థితి వచ్చిందన్నారు. కార్మిక వర్గాన్ని నట్టేట ముంచే కార్మిక వర్గ వ్యతిరేక జీవోలను తీసుకొచ్చి యజమానులకు అనుకూలంగా చట్టాలను తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోడీ ది అన్నారు. ఇప్పటికైనా పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని లేనిపక్షంలో పెంచిన ధరలు తగ్గించే అంతవరకు ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గున్నాల ప్రభాకర్, మీర్ షాజియా, అప్పాజీ, వాణి ,మాదాసు దివ్య ,మేకల సరిత , జుబేదా, ఎస్ కే యాకూబ్ పాషా, ఎండి రోహేమా, ఎండి సూరయ్య, ఎండి మాస్, బి కే స్వరూప, ఎండి మహబూబ్, మద్దూరు రవీందర్, మల్లేశం, రాఘవరెడ్డి, భార్గవ్, మహేష్, పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

మోడీ పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం..
కేంద్రంపై 9 నుంచి 15 వరకు కూలీ..రైతుల ఉత్తర యుద్ధం
విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలకు పూనుకుంటుందన్నారు. బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి రూ.33 వేల కోట్లకు తగ్గించిందన్నారు. కార్మిక చట్ట ప్రకారం దినసరి వేతనాన్ని కూడా చెల్లించడం లేదని తెలిపారు. గ్రామాల్లో అవసరమైన పనులకు కేటాయించి కూలీలకు పనిదినాలను కల్పించకుండా అందుకు విరుద్ధంగా కేంద్రం చూపించిన పనులను మాత్రమే చేయాలని ఇటీవల ఉత్తర్వులు జారీ చేసి షరత్తులు విధించడం సరైంది కాదన్నారు. నిధులకు కేటాయింపుల్లో కోత విధించడమే కాకుండా అవసరమైయ్యే పనులను నిరాకరించడం వల్ల కూలీలకు పనిదినాలు లేకుండా పోతున్నాయన్నారు. రోజుకు రూ.257 ఇవ్వాలని చట్టం చెబుతుందని కేంద్రం తీరు వల్ల రూ.100కు మించి కూలి గిట్టడం లేదని తెలిపారు. కనీస వేతనం 8 గంటలు పనిచేసిన కూలికి రూ.480 ఇవ్వాలని ఉపాధి హామీ పథకంలో అమలు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మరో వైపు పనిదినాల్లో కనీస మౌళిక సదుపాయాలను కల్పించడం లేదన్నారు. గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో సిగ్నల్స్ లేకపోవడం వల్ల ఉదయం 10 గంట నుంచి సాయంత్రం 4గంటలకు ఎన్ఎంఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలనే నిబంధన కష్టతరంగా మారిందని దీనివల్ల కూలీలు పనులకు దూరం కావాల్సి వస్తుందన్నారు.ఉపాధి హామీపై కేంద్రం అనేక ఆంక్షలు విధించడం వల్ల కూలీలకు యేడాదిలో మరిమితంగా పనులు దొరుకుతున్నాయన్నారు. ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు కావడం లేదని కారణం చెప్పేందుకు ప్రయత్నిస్తూ కేంద్రం క్రమేణ ఉపాధి హామీ చట్టాన్నే రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. ప్రధాని మోడీ పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి లేఖ రాస్తే ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం కేంద్ర వైఖరి అర్థమౌతుందన్నారు. కూలీల పొట్టలు కొట్టే చర్యలను వీడి ఉపాధి హామీని పకడ్బందిగా అమలు చేయాలన్నారు. కూలీలకు యేడాది అంతా పనిదినాలు కల్పించాలన్నారు. దీనివల్ల రైతులకు పంట సాగుపై పెట్టుబడుల భారం తగ్గనుందని తెలిపారు. ఫీల్డ్‌అసిస్టెంట్‌ల నుంచి ఏపీవో వరకు వేలాది మంది ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం స్పందించి ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయనికి అనుసంధానం చేయడానికి అసెంబ్లీ తీర్మాణాన్ని అమలు చేయాలన్నారు. ఇందుకోసం ఈ నెల 9 నుంచి 15 వరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి ఉత్తర యుద్ధం ద్వారా కూలీలు, రైతులు నిరసన తెలియజేసే కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఉత్తర యుద్ధాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, రైతు సమన్వయ సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి లెక్కల విద్యాసాగర్ రెడ్డి, గుంటి కిషన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోటీపడుతున్న పభుత్వాలు :ఎంసిపిఐ(యు)

నవతెలంగాణ-సంగెం

ధరలు పెంచి ప్రజల మీద పెను భారం మోపడంలో మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని, ప్రజలను గందరగోళ పరిచేందుకు పరస్పరం విమర్శించుకుంటున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి అన్నారు. ఆదివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) వరంగల్ డివిజన్ జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన సంగెం మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన పార్టీ సభ్యులతో భారీ ప్రదర్శన నిర్వహిస్తూ నినాదాలు చేశారు. ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ అధికారంలో ఉన్న మోడీ కేసీఆర్ లు ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రజలపై విపరీతమైన భారాలు మోపుతున్నాయాన్నరు. పార్టీ డివిజన్ కార్యదర్శి మంద రవి, ఏఐఎఫ్ డిబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కనకం సంధ్య, మండల కార్యదర్శి కందికొండ కుమారస్వామి, బత్తిని కుమారస్వామి, గూడసురేష్,గోనెరామచందర్, శివకుమార్,స్వామి, రౌతు రేణుక, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి

నవతెలంగాణ - పర్వతగిరి

పేదల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పర్వత గిరి సర్పంచ్ చింత పట్ల మాలతి అన్నారు.మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన పెన్షన్ల ను ఆదివారం గ్రామంచాయతీ కార్యాలయం లో ఆమె అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాలతి మాట్లాడారు. పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం ఒకటేనని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహబంధం గొప్పది

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండల పరిధిలో కోనాపురం గ్రామానికి చెందిన దొంగల ర్యాజ్ కమార్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పటల్ చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు ఆదివారం పరామర్శించి 10 వేల ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు. అనంతరం మిత్రులు తిరుపతి మాట్లాడుతూ అన్ని బంధాల కన్నా స్నేహబంధం గొప్పదని మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం నింపి ఎల్లప్పుడుఅండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్యం రాజు, పులిచేరు రాజ్ , వల్ల వేణు, కించ ప్రవీణ్, వీరేంద్ర, సురేందర్ రెడ్డి, రాజకుమార్ స్వామి, రాజ్నా, పృధ్విరాజ్ ,కార్తీక్ ,ప్రవీణ్ తదితరుల్ను పాల్గొన్నారు.

ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి : కాంగ్రెస్

నవతెలంగాణ - చెన్నారావుపేట

నిత్యావసర సరుకు అయిన గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజల పై పెను భారం మోపుతున్నా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. అది వారం మండల కేంద్రంలో విలేఖర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం లో గ్యాస్ సిలిండర్ 410 ఉంటే నేటి కేంద్రం ప్రభుత్వంలో ఉన్న బిజెపి 1155 రూపాయలు చేసిందని అన్నారు. దానితో పేద ప్రజల పైన అదనపు భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రల్లో నేడు 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ ఇస్తున్నదని, కానీ కేసీఆర్ మాత్రం కేంద్రంలో మోడీ తో కుమ్మక్కై రాష్ట్ర ప్రజల పై జిఎస్‌టి 293 రూపాయలు అదనంగా వసూళు చేస్తూ ప్రజల పైన అదనపు భారం వేస్తున్నారని అన్నారు. రాష్టంలో అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం ధర్నాలు చేయడం సిగ్గు చేటని అన్నారు. తెలంగాణ ప్రజల పైన చిత్త శుద్ధి ఉంటే కేసీఆర్ 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ ఇచ్చి పేద ప్రజలను ఆదుకుంటామని అన్నారు.

మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తరిగొప్పుల

మండలం నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండలంలోని వివిధ పత్రికల్లో విలేకరులుగా పనిచేస్తున్న అందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని పలు అంశాలపై చర్చించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పింగిలి వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కుమార్, ప్రధాన కార్యదర్శిగా తాటి శ్రీనివాస్, కోశాధికారి మూల మహేష్ గౌడ్, గౌర అధ్యక్షులుగా అనిల్ కుమార్, సలహాదారుడిగా బూస రమేష్, కార్యదర్శులుగా సొంటెంక కుమార్, తిరుమలేష్ కార్యవర్గ సభ్యులుగా నితీష్,మధుకర్, సంపత్, రాజశేఖర్, మహేందర్ లను ఎన్నుకొన్నారు. సంవత్సరం పాటు ఈ కార్యవర్గం కొనసాగుతుందని తెలిపారు.



మాజీ సర్పంచ్ దేవా నాయక్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ఉమ్మడి మల్లంపల్లి గ్రామ మాజీ సర్పంచ్, ఐలమ్మ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుగులోతు దేవా నాయక్ ఇటీవలే మృతి చెందడంతో ఆదివారం ఆయన చిత్రపటానికి ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎం డి మదర్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు లతోపాటు పలువురు దేవా నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దేవా నాయక్ కుటుంబ సభ్యులు, మాజీ జడ్పీటీసీలు గుగులోతు పార్వతి, గుగులోతు వాసు నాయక్, సంతోష్ నాయక్, గౌతం నాయక్, బానోతు స్వాతి వెంకన్న నాయక్ లను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవా నాయక్ సేవలు మరువలేనివని అన్నారు. దేవా నాయక్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వద్రే వెంకన్న, పాము శ్రీనివాస్, సారంగపాణి, కమ్మగాని నాగన్న, కమ్మగాని మధు, వీరమనేని సోమేశ్వర రావు, పోశాల వెంకన్న, గుగులోతు వసంత జుమ్మిలాల్, గుగులోతు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా శ్రీ తిరుమల నాథ కల్యాణం


నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

డివిజన్ కేంద్రంలో శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా, అర్చకులు, వేదపండితులు కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణోత్స క్రతువులో భాగంగా పుణ్యాహవచనం, విశ్వక్సేన ఆరాధన, అంకురార్పణ, మహా సంకల్పం, కన్యాదానం, మాంగల్య ధారణ, వారణ మాయిరం, హారతితో శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కలకోట రంగాచార్యులు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కలకోట రామానుజ చార్యులు, శేషా చార్యులు జరిపించారు. ఏసీపీ రఘుచందర్ దంపతులు అలాగే గన్ను వెంకట నారాయణ జ్ఞాపకార్థం యాగశాల నిర్మాణ దాత గన్ను శ్రీనివాస్, సునీత దంపతులు, నిఖిత, రితిక, ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు.రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న, ఎస్సై శ్రావణ్ కుమార్, కుంభం నరేందర్, మహంకాళి రవీందర్, ఎంపిటిసి గన్ను నర్సింహులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తెల్లాకుల రామక్రిష్ణ, కొలిపాక సతీష్, పాలకుర్తి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రజకులకు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి

బీఆర్ఆర్ఎస్ రాష్ట ఉపాధ్యక్షులు యాదగిరి

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు రజకులు అసెంబ్లీకి వెళ్లే విధంగా సీట్లు కేటాయించాలని టి.ఆర్. ఆర్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లేంగల యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో గల గౌడ సంఘం కమ్యూనిటీ హాల్లో టిఆర్ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు సాంబరాజు రవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి యాదగిరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సహిదా పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటం మరువలేనిదని కొనియాడారు. ఇది పోరాటాల గడ్డ అని ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పాలకుర్తి టికెట్ను రజకులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం రజకులు, నాయి బ్రాహ్మణుల ఓట్లు దోహదపడతాయని తెలిపారు. తెలుగుదేశం పార్టీతో పాటు న్యూ ఇండియా పార్టీ రజకులకు, నాయి బ్రాహ్మణులకు అసెంబ్లీ స్థానాల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారని, బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు రజకులకు, నాయి బ్రాహ్మణులకు అసెంబ్లీ స్థానాల పోటీపట్ల హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రజకులను రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ జాబితాలో చేర్చాలని అన్నారు. మున్సిపాలిటీలలో ధోబిగాట్ల ఆధునీకరణ కోసం బడ్జెట్లో నిధులు కేటాయించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం రజకులకే కేటాయించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 141 మున్సిపాలిటీలకు 282 కోట్లు నిధులు కేటాయించడంతో రజకులకు ప్రాధాన్యత దక్కిందని తెలిపారు. భారత దేశంలో 29 రాష్ట్రాలకు 17 రాష్ట్రాల్లో రజకులు ఎస్సీలుగా కొనసాగడం ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎంతో అభివృద్ధి చెందుతారని, ఓబీసీలుగా ఉన్న మిగత 12 రాష్ట్రాలు అందుకు భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం నాయకులు శ్రీను, గోపి, సంపత్ పాల్గొన్నారు.

రైతులకు గోవులు పంపిణీ

నవతెలంగాణ -కొడకండ్ల

మండల కేంద్రంలో తెలంగాణ గోశాల ఆధ్వర్యంలో ఆదివారం పది మంది రైతులకు ఉచిత గోవులను తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ గోశాల గౌరవ అధ్యక్షులు మహేష అగర్వాల్ తెలంగాణ రాష్ట్ర గోశాల అధ్యక్షులు గాడి పెళ్లి రాజేశ్వరరావు గోవులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవులను పెంచడం మనందరి బాధ్యత అని గోవు మూత్రం ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవచ్చన్నారు. గోశాల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాకూబ్ నాయక్ మండల గోశాల అధ్యక్షులు రాములయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ -కొడకండ్ల

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1982 83 బ్యాచ్ కి చెందిన విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకొని విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానిం చారు. ఈ పాఠశాలలో చదువుకొని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని చదువుకున్న పాఠశాలను ఎప్పుడూ మరువద్దని పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో కొంత పూర్వ విద్యార్థులు చేయితనివ్వాలని గురువులు ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంవత్సరానికి సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.జనగాం బస్టాండ్ ఆవరణలో

చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-జనగామ



ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకుగాను జనగాం బస్టాండ్ ఆవరణలో కల్ న్నాన్ డాక్టర్ బిక్షపతి సహకారంతో ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్ న్నాన్ డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల శరీర ఉష్ణోగ్రతల మార్పుల వల్ల శరీరంలో డిహైడ్రేషన్ గురి ఐ అనారోగ్యాలకు గురికాకుండా మంచినీటిని తరచు తీసుకోవాలని అన్నారు. ఆర్టీసీ జనగామ డి ఎం వీ. జోష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఆర్టీసీ సేవలు అద్భుతంగా ఉన్నాయని సమాజ శ్రేయస్సు కొరకు మంచినీటిని అందిస్తున్న బిక్షపతికి ధన్యవాదాలు తెలిపారు.

యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

విమార్ట్ సందర్శించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ -కొడకండ్ల

యువత వ్యాపార రంగాల్లో రాణించి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన విమార్ట్ సెంటర్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్య ఉద్యోగ రంగాలతో పాటు వ్యాపార రంగాల్లో పెరిగినప్పుడే వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని ప్రోత్సహించారు.



భావితరాలకు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఆదర్శం

ట్యాంక్ బండ్పై భీమ్ రెడ్డి నరసింహారెడ్డి విగ్రహాన్ని నెలకొల్పాలి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన మహాయోధుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి భవిష్యత్ తరాలకు ఆదర్శమని సామాజిక తెలంగాణ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో భీమ్ రెడ్డి నరసింహారెడ్డి శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బీసీ కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడిరాజుల సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి చరిత్రను రాబోవు తరాలకు అందించాలి,ట్యాంక్ బండ్ పై భీమ్ రెడ్డి విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అంటే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి కేంద్ర బిందువు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం జరిగి ఉండకపోతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఇప్పుడున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ల తయారయ్యేదన్నారు. ఇక్కడ నూటికి 80 మంది ఉన్నా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలు ఆత్మగౌరవంతో తలెత్తుకొని జీవిస్తున్నారంటే నాడు జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమే కారణమన్నారు. సాయుధ పోరాటానికి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి రష్యా విప్లవానికి స్టాలిన్ నాయకత్వం బాధ్యతలు నిర్వహించిన తీరుగా సాయుధ పోరాటానికి బి.ఎన్.రెడ్డి ఈ ప్రాంత స్టాలిన్ గా సేవలందించారని కొనియాడారు. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి స్ఫూర్తిని భావితరాలకు అందించడం కోసం పాఠ్యపుస్తకాలలో తన చరిత్రను చేర్చాలన్నారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా మాట్లాడుతూ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి చరిత్రను పాలకవర్గాలు ఒక కుట్రపూరితంగానే పక్కన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ కవులు రచయితలు సాహితీవేత్తలు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి చరిత్రను వెలికితీయాలన్నారు.బీమ్ రెడ్డి నరసింహారెడ్డి చరిత్రను వెలికి తీయడం అంటే నైజాం నవాబు చరిత్రను ఇక్కడ ఈ సాయిధర రైతాంగ పోరాట చరిత్రను భావితరాలకు స్ఫూర్తి నింపేందుకు దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జంబుద్వీప జన సమితి వ్యవస్థాపకులు యాదగిరి,సిపిఎం మండల నాయకులు చిట్యాల సోమన్న, గొల్లపల్లి శేఖర్, తూర్పాటి సారయ్య, గాయాల బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముసిపట్ల విజయ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రఘునాథపల్లి:



రఘునాథపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆపార్టీ మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ అధ్యక్షతన ముసిపట్ల విజయ్, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ తిప్పారపు రమ్య జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు, స్థానిక జడ్పీటీసీ బొల్లం అజయ్, మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వీరు ఉన్నతమైన పదవులు పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కోశాధికారి శివరాత్రి రాజు, నియోజకవర్గం అధికార ప్రతినిధి మడ్లపల్లి సునీత, మహిళా అధ్యక్షురాలు తిప్పారపు మమత, సేనాద్రి, ముసిపట్ల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులు ఆర్థిక పరిపుష్టి చెందాలి

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్



పాల ఉత్పత్తిదారులు ఆర్థిక పరిపుష్టి చెందాలనీ పాల డైరీ అధ్యక్షురాలు దనశ్రీ అన్నారు. చిల్పూర్ మండలం మల్కా పూర్ గ్రామంలో ముల్కనూర్ సహకార డైరీ 192 గ్రామాల్లో 25వేల సభ్యులతో ముందడుగులో ఉందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా విభాగంలో, పాడి రైతులను గుర్తించి వాసవి వైద్య సంస్థల ఎండీ వాసవీ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈమేరకు మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన రైతు పోలేపల్లి ప్రేమలత 19710లీటర్ల పాల సేకరణతో ద్వితీయ స్థానంలో నిలిచినందుకు సన్మానించారు. కార్యక్రమంలో ముల్కనూర్ సహకార సంఘం పాల డైరీ అధ్యక్షురాలు ధనశ్రీ, నీరజ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అనుమతి రద్దు

ఎస్ఎఫ్ఐ ఉద్యమ ఫలితమే

నవతెలంగాణ-జనగామ

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న చైతన్య టెక్నో స్కూల్ అనుమతి రద్దు ఎస్ఎఫ్ఐ ఉద్యమ ఫలితమేనని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మ బిక్షం అన్నారు. జనగామ పట్టణంలో పాఠశాల భవనం మార్పు, ఫైర్ సేఫ్టీ తదితర అంశాల నిబంధనలు ఉల్లంఘించి నిర్వహిస్తున్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అనుమతి రద్దు చేస్తున్నట్లు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మాబిక్షం మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ సుదీర్ఘ పోరాటాల ఫలితంగా జనగామలో అక్రమంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ (వైష్ణవి స్కూల్) రద్దు చేసి అందులో ఉన్న విద్యార్థులను మరో స్కూల్ కి పంపించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయం తీసుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నా పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిమాడ్ చేశారు. అదే విధంగా విద్యా హక్కు చట్టం పకడ్బందీ గా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలతో కుముక్కు అవ్వడం వలనే చర్యలు ఆలస్యంగా తీసుకున్నారు అని విమర్శించినారు. రాబోయే రోజుల్లో ప్రైవేటు యునివర్సిటీ మరియు ప్రైవేటు స్కూల్ లో వసూల్ చేస్తున్న అక్రమ ఫీజుల పై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షునిగా బిక్షపతి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి జనగామ రూట్ శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షునిగా మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన రావుల బిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండలంలోని తొర్రూరు దుర్గమ్మ ఆలయం ఆవరణలో జరిగిన కమిటీ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా తొర్రూరు గ్రామానికి చెందిన బక్క నగేష్, కార్యదర్శిగా పసులాది అశోక్, కోశాధికారిగా పులి భాస్కర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఆటో యూనియన్ లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలకు లోబడి ఆటోలు నడపాలని సూచించారు.

ప్రీతి కేసును వదిలి పెట్టేది లేదు బండి సంజయ్

నవతెలంగాణ-కొడకండ్ల

వైద్య విద్యార్థిని ప్రీతి మృతి వైద్య రంగానికి తీరని లోటని ప్రజల సేవ చేసే భాగ్యాన్ని కోల్పోయామని ప్రీతి మృతి పూర్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే హత్య చేసినట్టు అని తెలంగాణ బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఆదివారం మధ్యాహ్నం మండలంలోని గిరి తండా లో ప్రీతి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీతి మృతిని ప్రభుత్వాన్ని బాధ్యత అని ఆమె మృతిపై ఇప్పటికే ఎస్టీ కమిషన్ ఫిర్యాదు చేయడం జరిగిందని ప్రభుత్వం వెంటనే స్పందించి సిట్టింగ్ జడ్జితో విచారణ కమిటీ క్లియరెన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దశమంతరెడ్డి జిల్లా మండల స్థాయి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలం లోని గుర్తూరు గ్రామానికి చెందిన ఓ వివాహిత ఉరివేసుకొని ఆత్మ హత్య కు పాల్పడినట్లు ఎస్సై గండ్రతి సతీష్ తెలిపారు. కాసర్ల అనూష (30) కు పెళ్లి అయి ఏళ్ళ గడిసిన కాన్పు కావడం లేదని మనస్తాపం తో ఇంట్లో నే ఉరివేసుకొని ఆత్మ హత్య కు పాల్పడింది, మృతురాలి తల్లీ లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మోటార్లకు మీటర్లు పెట్టాలని బిజెపి ప్రభుత్వం కుట్ర

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ భవనం మరియు గోదాములను మంత్రి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డిసిసిబి నుండి కార్యాలయ భవన నిర్మాణానికి 24 లక్షల రూపాయలు 1500 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి 96 లక్షల 62 వేల రూపాయలు ఖర్చు చేసి నిర్మించామని అన్నారు. తొర్రూర్ పిఎసిఎస్ లో మొత్తం పదివేల 31 మంది రైతులు సభ్యులుగా ఉన్నారని మొత్తం సభ్యుల వాటా కోటి 40 లక్షలు రూపాయలు కాగా సంఘం ద్వారా పొందిన2, 248 మందికి 14 కోట్ల ముప్పై ఏడు లక్షల రూపాయలు రుణాలు ఇచ్చామని అన్నారు గతంలో ఎన్ని నిధులు ఇంత రుణాలు ఏ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు సీఎం కేసీఆర్ వల్ల రైతు ఎంత సంతోషంగా ఉన్నాడు అని గతంలో రైతులు తీవ్ర ఆందోళనతో అయోమయంలో ఆవేదనతో ఉండేవాడు అని ఇవాళ కెసిఆర్ సీఎం అయ్యాక కరెంటు నీళ్లు రైతుబంధు పెట్టుబడి ఇచ్చాడని గుర్తు చేశారు సీఎం కేసీఆర్ ఒకవైపు రైతులకు మేలు చేస్తుంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కీడు చేస్తున్నదని దేశవ్యాప్తంగా రైతుల కోసం ఉద్యమించిన 7000 మంది రైతులను పొట్టన పెట్టుకొని కాల్చి చంపిన ప్రభుత్వం బిజెపి తీయని అన్నారు కాళేశ్వరం ద్వారా పంట పొలాలకు నీరు అందిస్తు భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు హైదరాబాద్ వేదికగా 200 కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని ఇప్పుడు 1250 కి పెంచి పెట్రోల్ డీజిల్ నిత్యవసర ధరలు పెంచుకుంటూ బిజెపి ప్రభుత్వం సామాన్యుని నడ్డి విరుస్తుందని అన్నారు ప్రజలను మోసం చేస్తున్న బిజెపిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా డిసిసి బి అధ్యక్షులు మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ అన్ని రకాల రుణాలు ఇస్తూ రైతులను కాకుండా అన్ని రంగాల ప్రజలకు డిసిసిబి మేలు చేస్తుందన్నారు ప్రజలు డిసిసిబిని కాపాడుకోవాలని అన్నారు 350 మంది విద్యార్థులను విదేశాలకు రుణాల ద్వారా



పంపించామని 12 కోట్ల లాభంతో డిసిసి బ్యాంక్ ముందుందని అన్నారు రుణాలు ఇవ్వడంలో కాకుండా రికవరీలో కూడా ముందున్నామని అన్నారు కొత్తగా 8 బ్రాంచీలను ఏర్పాటు చేశామని అన్నారు ఈ సందర్భంగా పిఏసిఏ స్ చైర్మన్ కాకిరా ల హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ మంత్రి దయాకర్ రావు దయవల్ల గిడ్డంగి నిర్మాణం కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నామని మంత్రి అండదండతో మరింత ముందుకు పోతూ అభివృద్ధి దిశగా పయనిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, పెద్ద వంగర ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, అధికారులు జిల్లా సహకార అధికారి కుర్షిత్, ఏవో కుమార్ యాదవ్, సీఈవో వెలుగు మురళి, డైరెక్టర్లు మెరుగు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కార్పొరేటర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన తూర్పు ఎమ్మెల్యే

నవతెలంగాణ-మట్టెవాడ

గడప గడపకు కార్పొరేటర్ కార్యక్రమం నియోజకవర్గం లోని 28వ డివిజన్ కార్పొరేటర్ గందర్ కల్పన నవీన్ ఆధ్వర్యంలో డివిజన్లోని సంతోషిమాత కాలనీలో ఆదివారం ఉదయం ప్రారంభం అయ్యింది ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలిసి స్వయంగా ఇల్లు ఇల్లు కలియ తిరుగుతూ ఒక్కరిని మీకు రేషన్ కార్డు ఉందా ఆధార్ కార్డ్ ఓటర్ ఐడి కార్డ్ మీ ఇంట్లో ఏమైనా పెన్షన్లు ఉన్నాయా మీకు ఏమైనా రోడ్డు ప్రాబ్లమా ఎలక్ట్రిషన్ డ్రైనేజ్ అని ప్రతి ఒక్కటి అడిగి తెలుసుకున్నారు. చిన్నచిన్న సమస్యలు ఒకటి రెండు రోజుల్లో కంప్లీట్ చేయాలని కార్పొరేటర్కు సూచించారు. రోడ్డు, డ్రైనేజీ, పెన్షన్లు, పై అధికారులతో మాట్లాడి అవి కూడా తొందరలోనే పూర్తి చేస్తానని అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, బోయిని రవి, శంకర్ సింగ్, కుక్క డప్పు దయాసాగర్ గౌడ పాండు, శ్రీపతి శ్రీహరి, వల్లబోజు శ్రీనాథ్, శ్యామల సురేష్ జగదీష్ మల్లెబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ సీనియర్ ఉర్దూ జర్నలిస్టు కుటుంబానికి తూర్పు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మట్టెవాడ

ఇటీవల మృతి చెందిన ఉర్దూ రిపోర్టర్ యూసుఫ్ షరీఫ్ కుటుంబానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదివారం పరామర్శించనారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉర్దూ రిపోర్టర్ అయిన గత 20 సంవత్సరాలు నుండి రిపోర్టర్ గా సేవలందిస్తున్న యూసుఫ్ షరీఫ్ మరణించడం చాలా బాధాకరమని ఆయన కుటుంబానికి మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఇంకా డబల్ బెడ్ రూమ్ లో ఆయనకు కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సురేష్ టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఎలక్ట్రానిక్ మీడియా ప్రెసిడెంట్ ఆడెపు సాగర్, జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సాజిద్, కార్యవర్గ సభ్యులు ఎండి ఆమేర్, ఎండి అక్రమ్, సయ్యద్ సాదిక్ హుస్సేన్, మీర్జా రియాజ్, ఎండి బషీర్, అమీర్ నాజ్,ఎండి అమీర్, నీలం శివ,ఎండి బాబర్, అడేపు మహేందర్, పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా

ఎంఎల్ఏ నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-వరంగల్

పేదింటి ఆడ బిడ్డలకు కొండంత భరోసా గా షాధి ముభరక్,కళ్యాణ లక్ష్మి పథకాలు నిలుస్తున్న యని తూర్పు ఎమ్మెల్యే నన్న పునెని నరేందర్ అన్నారు.ద్విచక్ర వాహనంపై తూర్పు ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగుతూ లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాధిము భారక్ చెక్కుల పంపిణీ చేశారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 12,13వ డివిజన్లలో ఎమ్మె ల్యే నన్నపునేని నరేందర్ స్వయంగా ద్విచక్ర వాహనంపై లబ్ధిదారుల గడపగడపకు తిరుగుతూ కల్యాణలక్ష్మి ,షాధిముభారక్ చెక్కులను అందించివారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ప్రజలు ఆర్థికాభివృద్ధి చెంది గొప్పగా బతకడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ముందుకు సాగుతున్నామన్నారు.రూ. 3800 కోట్లతో కనీవినీ ఎరుగని రీతిలో నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ.1100కోట్లతో హాస్పిటల్, రూ.75 కోట్లతో బస్ స్టేషన్, కలెక్టరేట్, మోడల్ కూరగాయల మార్కెట్,పండ్ల మార్కెట్, మాంసాహారానికి ప్రత్యేక మార్కెట్లు,రెండు పడకల ఇండ్లు,కార్మిక మహిళ భవనం ప్రతి కులం ఆత్మగౌర వంతో బతికే విదంగా భవనాలు ఇలా చెప్పుకుం టూ పోతే ఎన్నో అభివృద్ధి పనులను చేపడుతు న్నామన్నారు.గతంలో పాలించిన నాయకులకు వారి సంపాదన మీద మోహం తప్ప ప్రజలు బాగుపడడానికి ఏనాడు చొరవ చూపలేదన్నారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే కొందరు మొఖాలు కన్పిస్తాయని ఇన్ని రోజులు వారందరూ ఏమ య్యారని మండి పడ్డారు. ఇప్పుడు ఏ స్వలాభం కోసం ప్రజల దగ్గరికి వస్తున్నారని ప్రజలకు తెలుసని వారికి ఎలా బుద్ధి చెప్పాలనేది ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలే చైతన్యవంతులు కావాలని కేసీఆర్ నాయకత్వంలో ఈ నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక కార్పొరేటర్లు కావటి కవిత,సురేష్ జోషి, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో ఐలమ్మ పేరుతో స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలి

రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మదర్

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరుతో పాలకుర్తిలో స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్ డిమాండ్ చేశారు. ఆదివారం పాలకుర్తిలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి మదర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఐదేకరాల భూమిలో ఐలమ్మ పేరున స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవన పోరాటం కొనసాగిస్తున్న రజకులకు ప్రభుత్వం రజకులు ధీమాగా బతికేలా కృషి చేయాలన్నారు. రజకులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి వృత్తి పనిని చేస్తున్నారని, అనేకమంది చెరువులు, కుంటల వద్ద వృత్తి పని చేస్తున్నారని, ప్రమాదాలు జరిగితే వారి భద్రత కోసం రూపాయలు ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. రజకులకు స్వయం ఉపాధి కోసం విద్యుత్ ఇస్త్రిరి పెట్టెలను ఇవ్వాలని, ఉచిత విద్యుత్ పథకాన్ని ఎల్టి 2 నుండి 4 కుమార్చాలన్నారు. 50 ఏళ్లు నిండిన రజకులకు పించిని 3000 రూపాయలు ఇవ్వాలని సామాజిక రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని. ప్రభుత్వ ఆసుపత్రులలో. విద్యాసంస్థల్లో. హాస్టల్లో. దేవాలయాల్లో రజకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు లోంక ఐలయ్య. మండల ఉపాధ్యక్షులు జ్యోతి యాదగిరి, సహాయ కార్యదర్శి వేముల రాములు,కోశాధికారి పోలాస సోమయ్య, సభ్యులు చిట్యాల మధు, చిట్యాల సురేష్ చిట్యాల ఎల్లయ్య, లోంక శ్రీనివాస్. లోంక సోమయ్య .నాగన్న. వెంకన్న .మచ్చ రాములు. మచ్చ ఎల్లయ్య, మచ్చ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఆదివారం కరీమాబాద్ లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లేబర్ డిపార్ట్మెంట్, సి ఎస్ సి హెల్త్ కేర్, వెల్ నెస్ సెంటర్ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మారుతున్న ఆహార అలవాట్లు, జీవన పరిస్థితుల దృశ్య ఆరు నెలలకు ఒకసారి ప్రతి వ్యక్తి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ మేస్త్రీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాధారపు వీరస్వామి, కండె రాజు సి ఎస్ సి స్టేట్ మేనేజర్ శశికాంత్, వైద్యాధికారి దుర్గా ప్రసాద్, వంగ సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

కెనాల్ కాల్వకు ఓటి పాయింట్ ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్

కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో డిపిఎం 48 కెనాల్ కాల్వకు ఓ.టి పాయింటు ఏర్పాటు చేయాలని కోరుతూ మండలంలోని కల్వల గ్రామానికి చెందిన రైతులు ఆదివారం మహబూబాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. మహబూబాబాద్ శాసన సభ్యులుబానోత్ శంకర్ నాయక్ ను కలసి వినతి పత్రం అందించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఓటి పాయింట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతులు లింగాల పిచ్చయ్య, మామిడాల శ్రీనివాస్, ఏదునూరి శ్రీనివాస్, గంట రామ్మోహన్ రెడ్డి, సామల వెంకన్న, గంట బాలకృష్ణారెడ్డి, బొగ్గుల యాదాద్రి, చల్ల సత్యనారాయణ, మూల వెంకటరెడ్డి, కొదురుపాక ఉపేందర్,



పూజారి దేవయ్య, కొప్పుల వెంకటరెడ్డి, మామిడాల రామచంద్ర, మేకపోతుల వెంకటరెడ్డి, ఎండి కాజా, మామిడాల రమేష్, సామల రమేష్, గంట వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

బీఎస్పీ ద్వారానే బీసీలకు సమన్యాయం

- తూర్పు మహిళా కన్వీనర్ సోమ లక్ష్మి

నవతెలంగాణ-కాశిబుగ్గ

బీఎస్పీ ద్వారానే బీసీల జీవితాలు బాగుపడి వారికి సమన్యాయం జరుగుతుందని ఆపార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ మహిళా కన్వీనర్ సోమా లక్ష్మీ అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్ పరిధిలోని రుద్రమ నగర్, రంగశాయిపేట ప్రాంతానికి చెందిన మహిళలు భారీ సంఖ్యలో బిఎస్పి పార్టీలో చేరగా లక్ష్మి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బహుజనులకు రాజ్యాధికారం రావాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు అండగా ఉండాలని కోరారు. బీసీల రిజర్వేషన్ 27% నుండి 50 శాతానికి పెంచాలని కోరుతూ రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ చేపట్టినట్లు ఆమె తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణ పేదల కోసం బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు కందగట్ల దేవి, శమీమ్, కందగట్ల హరిత, శ్రీలత, స్వాతి, లత, పద్మ, స్వాతి, సర్వర, అభేదా, మున్ని, ఉమ పాల్గొన్నారు.



చెట్టు నరికి వేతన అడ్డుకున్న సలీమా

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బ్యాంక్ కాలనీలో ఆదివారం అనుమతి లేకుండా అతిపెద్ద వేప వృక్షాన్ని నరికివేస్తుండడాన్ని 'నేనుసైతం'స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ అడ్డుకున్నారు. ఇంటి ముందు ఆకులు రాలుతున్నాయనే నెపంతో సుమారు 30 సంవత్సరాల వయసు గల చెట్టును ఇంటి యజమాని కూలీలతో నరికించేస్తున్నాడనే సమాచారం తెలుసుకున్న సలీమ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే కొమ్మలు నరికించి, మొదలు తొలగించేందుకు సిద్ధంగా ఉన్న యజమానిని సలీమ నిలదీశారు. చెట్టును తొలగించేందుకు సంబంధిత అధికారుల నుంచి తీసుకోవలసిన అనుమతి పత్రాన్ని చూపించాల్సిందిగా కోరారు. ఎటువంటి అనుమతి తీసుకోలేదని ఇంటి యజమాని బదులివ్వడంతో.. సొంత స్థలంలో ఉన్న చెట్టును అనివార్య పరిస్థితులలో తొలగించాల్సి వచ్చినా అధికారుల అనుమతి తప్పనిసరని వాల్టా చట్టం చెబుతుందని, అలాంటిది మున్సిపల్ స్థలంలో ఉన్న వృక్షాన్ని ఏ హక్కుతో నరికిస్తున్నారని ప్రశ్నించారు. దీంతో చెట్టును నరికించే ప్రక్రియను నిలిపివేస్తానని ఇంటి యజమాని తెలపడంతో సలీమ వెనుదిరిగారు.



ఎంపీపీ రాజేశ్వరికి సన్మానం

నవతెలంగాణ పెద్దవంగర

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఈదురు రాజేశ్వరిని, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఉషాదయాకర్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మహిళల సాధికారత కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడని పేర్కొన్నారు. మహిళలు సమానత్వం కోసం మగవారితో పోటిపడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు.



సిఎం కెసిఆర్ పాలనలోనే మహిళలకు మహర్దశ : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూరు

సిఎం కెసిఆర్ పాలనలోనే మహిళలకు మహర్దశ వచ్చింది. మహిళల సాధికారత కోసం సిఎం కెసిఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారు. మహిళా దినోత్సవ కానుకగా రాష్ట్రంలో మహిళా ఆరోగ్య పథకాన్ని తెస్తున్నారు. అభయ హస్తం నిధులను మహిళలకే మిత్తీతో సహా వాపస్ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అభయ హస్తం మహిళల్లో అర్హులైన వాళ్ళందరికీ పెన్షన్లు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు పట్టణ కేంద్రంలో ఆదివారం ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో ఆ ట్రస్టు చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అధ్యక్షతన మందస్తుగా ఘనంగా మహిళా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి భారీ ఎత్తున తరలి వచ్చిన మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. మేళ తాళాలు, బాణా సంచాలు, బతుకమ్మలతో ఎదురేగి, పూలు చల్లుతూ ఊరేగింపుగా సమావేశ స్థలానికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మహిళల అభివృద్ధితోనే దేశ ప్రగతి, పురోగతి జరుగుతుందనారు. దేశలో ఎక్కడా లేని విధంగా డ్వాక్రా సంఘాల బలోపేతం మన రాష్ట్రంలోనే జరిగిందని, స్త్రీ నిధి ద్వారా 18వేల కోట్ల రుణాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8వ తేదీన తొర్రూరుకు వస్తున్న మంత్రి, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేతుల మీదుగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 500 మందికి కుట్టు మిషన్లు, సర్టిఫికేట్ల పంపిణీ చేస్తామన్నారు. అలాగే తనను ఇంతగా ఆదరించి, గెలిపిస్తూ వస్తున్న, నియోజకవర్గంలో మహిళలను కాపాడుకునే బాధ్యత నాదేనని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. మహిళలందరికీ ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలకు అభినందనలు తెలిపారు. మహిళలకు అసలైన ఆత్మ బంధువు సీఎం కెసిఆర్ అని సిఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో మహిళలకు అగ్ర స్థానం తెలంగాణ ఉద్యమంలోనే కాదు, అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం, అందుకే అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని, మహిళలను మనమంతా మనతో సమానంగా గుర్తించాలని, అవకాశాలు అందిపుచ్చుకోవడం లో మహిళలు ఎవరికీ తీసిపోరని, మహిళలు అసమాన ప్రతిభావంతులని, ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో మహిళలకు స్థానిక సంస్థల్లో, మార్కెట్ కమిటీల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించారని , అనేక అవకాశాలు కల్పిస్తూ మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నారని, ఇందుకు ప్రతిగా మహిళలతో పాటు మనమంతా కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలుపుకోవాలేనని మంత్రి పేర్కొన్నారు. జిహెచ్ఎంసీ చరిత్రలో మొదటి సారిగా మేయర్, డిప్యూటీ మేయర్ల పదవులను మహిళలకు కట్టబెట్టి ఈ ప్రభుత్వంలో మహిళా ప్రాధాన్యతను సీఎం చాటారని అన్నారు. 2014 సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తూ వివిధ రంగాల్లో రాణించిన మహిళలను సత్కరిస్తారు న్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో కుట్టు శిక్షణ చేపట్టిన పైలట్ ప్రాజెక్టుగా మన పాలకుర్తి నియోజకవర్గంలో మొదటి విడతగా 5 కోట్ల 10 లక్షల రూపాయల ఖర్చుతో 3వేల మందికి శిక్షణ ఇస్తున్నామని త్వరలోనే దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తారిస్తామని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేందుకు సేవా గృహాలు, స్టేట్ హోమ్స్, రెస్క్యూ హోమ్స్, వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్, వృద్ధాప్య గృహాలు, ప్రత్యేక పాలిటెక్నిక్, డిగ్రీ మహిళా రెసిడెన్షియల్ కాలేజీలు నిర్వహిస్తూ ఆడపిల్లలు, మహిళల సమగ్ర వికాసం, సంరక్షణ కోసం కృషి జరుగుతున్నా మని తెలిపారు. వీటితో పాటు దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళల భద్రతకు షీటీమ్స్, ఒంటరి, వృద్ధ, వితంతు, బీడి కార్మిక, బోధకాలు, నేత, గీత మహిళలకు పెన్షన్లు ఇస్తూ వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఆశావర్కర్లు, అంగన్ వాడీ ఉద్యోగులు వేతనాలు పెంచుకున్నామని అన్నారు. వారి సంక్షేమం, అభివృద్ధిలో నేడు దేశంలోనే ముందంజలో ఉందన్నారు. అనంతరం సభాధ్య క్షురాలు ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ మహిళలకు మందస్తుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు, మహిళా ప్రజాప్రతినిధులు, పార్టీ మహిళా విభాగం నేతలు, పలువురు మహిళలు, ఎర్రబెల్లి ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నా రు.



రాంబాయమ్మకు ఘన నివాళులు

నవతెలంగాణ-బయ్యారం:

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ పంచాయతీకి చెందిన మందనపు వెంకన్న, రాజు, కోటిల అమ్మ మందనపు రాంబాయమ్మ ఆదివారం స్వర్గస్తులైన సందర్భంగా వారి భౌతిక గాయానికి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి ఎంపిటిసి మోహన్ జీ బానోత్ పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి. లక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు తమీర. నిర్మలారెడ్డి, వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.



వైయస్సార్టీపీ పార్టీలో భారీ చేరికలు

నవతెలంగాణ నెల్లికుదురు

వైయస్సార్ టిపి పార్టీలో వివిధ పార్టీల నుండి 20 కుటుంబాలు చేరినట్లు వైయస్సార్ టిపి మహబూబాద్ నియోజకవర్గ ఇన్చార్జి గుగులోతు రాములు నాయక్ తెలిపారు. నెల్లికుదురు మండలం లో బంజారా గ్రామపంచాయతీ నంద్య తండకి చెందిన 20 కుటుంబాలు వారి కుటుంబ సభ్యులు దాదాపుగా వందమంది వివిధ పార్టీలను వీడి వైయస్సార్ టిపిలోకి చేరగా కండువా కప్పి స్వాగతించే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే అది వైఎస్ఆర్ టిపి తోనే సాధ్యమని అన్నారు. కెసిఆర్ పూర్తిస్థాయిలో ప్రజలను మోసం చేస్తున్నాడని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందుతున్నారని అన్నారు. వైఎస్ఆర్ టిపి రానున్న రోజుల్లో అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాకోబు నాయక్ మహానాయక్ శివ నాయక్ పార్వతీ తదితరులు ఉన్నారు



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ పెద్దవంగర:

మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన చెరుకు శోభన్(23) ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితిని గమనించిన గ్రామానికి చెందిన సూపర్ కింగ్స్ ప్రతినిధులు, 12 వెల్త్ కాపిటల్ సర్వీస్ సీఇఓ రావుల సత్యనారాయణ సంస్థ నుండి బాధిత కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సహాయం, జాటోత్ రవి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముక్తార్ పాషా, గులాం అహ్మద్, ప్రసాద్, కన్న సతీష్, బాలరాజు, శ్రీకాంత్, రావుల మహేందర్ పాల్గొన్నారు.



కార్మిక హక్కులను కాల రాస్తున్న కేసీఆర్ మోడీ ఒకే తాను గుడ్డలే

ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం శ్రీనివాస్

నవ తెలంగాణ-బయ్యారం

కేంద్ర, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు కార్మికులకు ద్రోహం చేస్తున్నాయని బొగ్గుబావులు, వనరులు, భూములు, ఖనిజ సంపదలు, పరిశ్రమలను, ప్రజల ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడం ప్రజాద్రోహం అని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. శ్రీనివాస్ అన్నారు. దేశ ప్రజలను ప్రయోజనాలను విస్మరించి పిడికెడు మంది కార్పొరేట్ సంస్థలకు మోడీ గులాంగిరి చేస్తున్నాడని కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక పాలకులకు తగిన బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్టియు మహాసభ జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదర్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా ఎం. శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో లాభాలతో నడుస్తున్న బొగ్గుగనులను కార్పొరేట్ సంస్థలకు మోడీ ప్రభుత్వం కట్టబెట్టిందని తెలంగాణ యువజన చట్టంలో పొందుపరిచి నటువంటి బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ మీద ఈ ప్రభుత్వాలు ప్రజలను పక్కదారి పట్టించే విధంగా ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలయాపన చేస్తూందే తప్ప వారిద్దరూ ఒకే తాను గుడ్డలు అని ప్రజలు గుర్తించాలని అన్నారు. సింగరేణి చెందిన కోయగూడెం సత్తుపల్లి శ్రావణపల్లి కళ్యాణ్ గని బావులను ప్రైవేటు శక్తులకు కట్టబెట్టారని అన్నారు. ఆస్ట్రేలియాలో, పాకిస్థాన్ లో దక్షిణాఫ్రికాలో ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి అదానికి బొగ్గు పరిశ్రమను, విద్యుత్ ప్రాజెక్టులను మోడి కట్టబెట్టాడని విమర్శించారు. హిడేన్ బర్గ్ నివేదిక తేల్చిన ప్రకారం మోడీ బినామీ అయినా ఆధాని ఆస్తులను అడ్డదారిలో, అధికార దుర్వినియోగంతో ఎలా కట్టబెట్టిందో వివరించింది అన్నారు. నేటికి అక్రమ నేరాలకు దోపిడీకి మోసాలకు పాల్పడిన అధానీని కాపాడేందుకు మోడీ ప్రభుత్వం శాయశక్తుల కోరుకుంటున్నారు అని తెలియజేశారు. బొగ్గు గనుల పరిరక్షణ కోసం ప్రపంచ వ్యాప్తంగా మైనింగ్ రంగాలలో పనిచేస్తున్న కార్మిక సంఘాల అంతర్జాతీయ మైనింగ్ కాన్ఫరెన్స్ ఆగస్టులో జర్మనీలో జరగబోతుందని ఆయన వివరించారు. ఈ మహాసభకు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ప్రతినిధులు పాల్గొనబోతున్నారని తెలియజేశారు. ఈ సభలో ముందుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ...సుప్రీంకోర్టు తీర్పు అయినటువంటి సమాన పనికి సమాన వేతనం కనీస వేతనల చట్టం అమలు కోసం మహబూబాబాద్ జిల్లాలో బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ సాధన కోసం కార్మిక వర్గం ఉద్యమించాల్సిన అవసరం ఉందని, రైతాంగని నడ్డి విరిచే నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో పాల్గొని భారత ప్రభుత్వం మెడలు ఉంచి నల్ల చట్టాల రద్దు కోసం ఎట్లా పోరాడారు ఆ తరహాలో కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివారపు శ్రీధర్, బాదం శెట్టి నాగేశ్వరరావు, భూక్య లింగ్యా, మొహమ్మద్ మదర్, పసునూరి రాజమల్లు, బొమ్మగాని వెంకన్న, లక్ష్మీనారాయణ, తేజావత్ శోభన్, దుర్గాప్రసాద్, వాసం శ్రీరాములు, బట్ట మేకల రాజు, కట్ల నాగరాజు, మిట్ట గడపల వెంకన్న, రామడుగు శ్యామల, శారద, స్వరూప, బెజ్జంకి బ్రహ్మాచారి, జిలకర బాబు, కొట్టెం సాంబయ్య, చిరబోయిన చేరాలు తదితరులు పాల్గొన్నారు.